సూర్య
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
20 మంగళవారం ఆగస్టు 2024 పేజీలు 08

# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

## ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశం

కడప క్రైమ్ మేజర్ న్యూస్:ప్రజా సమస్యల పరిష్కార వేదిక”లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ . హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు చర్చి బంగళా కూల్చివేతను అడ్డుకున్న చర్చి వర్గాలు.

## చర్చి వర్గాల పై దాడులు - ముగ్గురికి గాయాలు. రెండు గంటలపాటు ప్రధాన దారిలో బైఠాయించిన చర్చి వర్గాలు





రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో రైల్వే కోడూరు దక్షిణాంధ్ర లూథ రన్ చర్చి ఆవరణంలో ఉన్న బ్రిటిష్ కాలంలో నిర్మించిన బంగాళాను కూల్చివేసేందుకు కొందరు వ్యక్తులు మంది మార్బలంతో మారనాయుధాలు తీసుకుని వచ్చారు. మొదట చర్చి ప్రహరీ గోడను కూల్చివేశారు. తర్వాత బంగాళా ముందు భాగం కప్పును జెసిబి యంత్రాలతో తొలగిస్తుండగా చర్చి వర్గాలు గమనించి అడ్డుకున్నారు. ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో చర్చి వర్గాలకు చెందిన కనుపర్తి చంద్రయ్య, రత్నం, మేరీ లకు గాయాలయ్యాయి. వీరిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అంతకుముందు చర్చి వర్గాలు అల్లూరి సీతారామరాజు విగ్రహం ప్రధాన రహదారిలో రెండు గంటలపాటు బైఠాయించారు. ట్రాఫిక్ స్తంభించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చర్చి బంగళాను కూల్చి వేస్తున్నారని పోలీసులకు విన్నవించినా పట్టించుకోలేదని చర్చి వర్గాలు ఆరోపించారు. ఆలస్యంగా పోలీసులు రంగ ప్రవేశం చేసి సద్దుమణిచారు. ఈ సందర్భంగా చర్చి సంఘం నాయకులు భాను, భాస్కర్ తదితరులు మాట్లాడుతూ 150 సంవత్సరాల 2లో

# కడప జిల్లా సంస్కృతి సంప్రదాయాలకు నిలయం : కలెక్టర్




కడప, మేజర్న్యూస్బ్యూరో : కడప జిల్లా సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని, వాటి విలువను నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్బోర్డు కాలనీ శ్రీ కోదండ రామాలయంలో భారీ ఫోటోగ్రఫీ ప్రదర్శన నిర్వహించారు. వైల్డ్ లైఫ్ చిత్రాలు, సహస సౌందర్యమైన చిత్రాలు, జిల్లాలోని ప్రసిద్ధ శిల్పకళ, నదులు, దేవాలయాలకు సంబంధించి కళ్లు చెదిరే దాదాపు 450కి పైగా రంగురంగుల ఫోటోలను ఈ ప్రదర్శనలో ఉంచారు. స్థానిక ప్రజలు, సమీప పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ చిత్రాలను చూసేందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరై ఈ చిత్రాలను ఓపికగా తిలకించి వాటిని తీసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ హాబీ స్థాయి నుంచి జీవనోపాధిగా ఎదిగిందని, ప్రతి ఒక్కరూ ఉత్తమమైన అభిరుచిని పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కళలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక అంశాల గురించి ఆసక్తికరమైన విషయాలను వివరించడం విశేషం. కొద్దిసేపు జిల్లాలో తెలుగుభాషకు గల ప్రాధాన్యతను వివరించారు. మరికొద్దిసేపు తెలుగు వ్యాకరణం, సైన్స్ అంశాలు, చారిత్రక అంశాలు తదితరాలు ఓ సీనియర్ ఉపాధ్యాయుడిగా బోధించడం అందరినీ ఆసక్తి గొలిపింది. ఇలాంటి విషయాలతో కూడిన కార్యక్రమాలు చేయడంలో ఇంటాక్ ఎంతో ముందున్నదని, దాన్ని ప్రోత్సహించేందుకు ప్రజలు కూడా మందుకు రావాలన్నారు. ఫోటోలను సేకరించడంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్, జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు పద్మప్రియ చంద్రారెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి వారు తీసిన చిత్రాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లను సత్కరించారు. జిల్లా దేవాలయాలు, దర్శనీయ స్థలాలతో రూపొందించిన 15 నిమిషాల వీడియో ఫిల్మ్ను తిలకించారు. అనంతరం ఆలయ కోలాటం బృందం ప్రదర్శించిన నృత్యాన్ని తిలకించి వారిని అభినందించారు. తొలుత ఆయనకు ఆలయ నిర్వాహకులు డి.వెంకటరెడ్డి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలో దేవతామూర్తులను దర్శింపజేశారు. మధ్యాహ్నం నుంచి రాత్రి 8 గంటల వరకు ఫోటోలను చూసేందుకు విచ్చేసిన వారితో ఆ ప్రాంతమంతా తిరునాలను తలపించింది. యోగి వేమన విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మన సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన చేసుకుని వాటిని రక్షించి భావితరాలకు అందించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని భుజాన మోస్తున్న ఇంటాక్ను అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ యల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పాత కాలం కెమెరాల ప్రదర్శన, వాటి పనితీరుపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సలీంబాష, వైవీయూ ఆచార్యులు ఎన్.ఈశ్వర్రెడ్డిలు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన్రాజు, ఇంటాక్ సభ్యులు కొండారెడ్డి, లెక్చరర్ గురుమోహన్రెడ్డి, లయన్ సంజీవరెడ్డి, రాఘవేంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు సర్పంచ్ పదవి.. కొండ లడ్డు లాంటిది..!

పీలేరు మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా నియోజకవర్గం కేంద్రమైన పీలేరు పంచాయతీ సర్పంచ్ పదవి అంటే కొండ లడ్డు లాంటిది. ఈ పంచాయతీ 1952లో ఏర్పడింది. పంచాయతీ ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల పాటు అద్దె భవనంలో పంచాయతీ కార్యాలయం ఉండేది. అప్పటినుండి ఇప్పటివరకు 14 మంది సర్పంచులుగా పరిపాలించారు. ఇందులో ఐదు మంది నీతి నిజాయితీగా పనిచేశారు 60 సంవత్సరాలకు అప్పటి సర్పంచ్, శాసనసభ్యుడు స్వర్గీయ జీవి చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీ భవన నిర్మాణ నిమిత్తం పీలేరు గ్రామం సర్వేనెంబర్ 135లో విస్తీర్ణం 1 ఎకరా 75 సెంట్లు భూమిని ప్రభుత్వపరంగా పట్టా చేయించారు. కాలం మారే కొద్దికి పంచాయతీలు ఆదాయం పెరిగే కొద్దీ సర్పంచులలో అక్రమ సంపాదన పైఆశ కూడా హద్దులు మిరాయి. పంచాయతీ కార్యదర్శుల కంటే సర్పంచులకు అధికారం ఎక్కువ ఉండేది వార్డు సభ్యులు కూడా సర్పంచ్ చెప్పిన విధంగా నడుచుకునేవారు. ఈ పంచాయతీలో ఎక్కువగా మైనారిటీలే సర్పంచులుగా ఉన్నారు. ఒక సర్పంచ్ రెండు పర్యాయాలు ఉండగా మరొక సర్పంచ్ రెండు పర్యాయాలు సర్పంచ్గా ఉన్నారు. గత 25 సంవత్సరాల కాలంలో పీలేరు పట్టణంలో ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు కళాశాలలు వైద్యశాలలు సంఖ్య గణనీయంగా పెరగడంతో పంచాయతీ ఆదాయం కూడా పెరిగింది ఈ సర్పంచులలో అక్రమ సంపాదన ద్వారా ఒక సినిమా థియేటర్, ఒక కళ్యాణ మండపము ,ప్రభుత్వ జాగాలలో ఆక్రమించుకొని కాంప్లెక్స్ నిర్మాణాలు చేసుకొని బాడుగులకు ఇచ్చుకున్నారు గత మూడు సంవత్సరాల పాలనలో మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగమైనట్లు ఆడిట్ అధికారులు తేల్చి చెప్పారు. పంచాయతీ లు వినియోగం అయినట్లు ఈ పంచాయతీలో నిధులు దుర్వినియోగమైనట్టు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు అతని ఫిర్యాదు మేరకు అధికారులు ఆడిట్ అధికారుల ద్వారా రికార్డులను తనిఖీ చేసి మూడు కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినట్లు తేల్చి చెప్పారు. గతంలో ఇదే మాదిరిగా నిధులు దుర్వినియోగం అయ్యాయి. అయితే 10 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి దీనిపైఎందుకు స్పందించలేదు అనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి .

# వైద్యుల నిర్లక్ష్యంతో ఓ నిండు ప్రాణం బలి

## రిమ్స్ ఎదుట మృతుని బంధువులు ఆందోళన

కడప క్రైమ్ మేజర్న్యూస్: కడప రిమ్స్ ఆస్పత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం తో ఓ నిండు ప్రాణం బలిగొన్న సంఘటన చోటుచేసుకుంది. విషద్రావం తాగి సీరియస్ గా ఉన్న ఈశ్వరయ్యను కడప రిమ్స్ కు తరలించారు. ఆసుపత్రికి వెళ్లిన అరగంట అయినా పరిమ్స్ వైద్యులు పట్టించుకోలేదు. రిమ్స్ డాక్టర్ల నిర్లక్ష్యానికి ఈశ్వరయ్య మృతిచెందినట్లు మృతుడి బంధువులు తెలిపారు. ఎమర్జెన్సీ కేసుకు కూడా ఓపి తెచ్చుకోవాల్సిందే అంటూ డాక్టర్ల హుకుం జారిచేశారు.ఏది ఏమైనా ఈశ్వరయ్య మృతి చెందడంతో బోరున మృతుడి భార్య, బంధువులు.బోరున విలపించారు.మృతుడు అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం సాదువారి పల్లెకు చెందిన ఈశ్వరయ్య గుర్తించారు.

# ప్రాణంపోసే డాక్టర్ల ప్రాణాలు తీయడం అమానుషం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి
## డాక్టర్ ఎస్ఎఫ్ బాషా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



వేంపల్లె మేజర్ న్యూస్: సమాజంలో ప్రాణం పోసే డాక్టర్ల ప్రాణాలు తీయడం అమానుషమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. డాక్టర్లు, మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, వైద్య-ఆరోగ్య సిబ్బంది, డాక్టర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. దాడులను అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ రోజురోజుకూ మానవత్వం నశించపోతుందని, రాక్షసత్వం, క్రూరత్వం పెరిగిపోతుందన్నారు. మహిళలపై మానభంగాలు, హత్యచారాలు, కీచక, దుశ్శాసన పర్వాలు పెచ్చుపెరిగిపోతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. అర్ధరాత్రి ఆడబిడ్డ నడిరోడ్డుపై నడుచుకుంటూ వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని మహాత్మాగాంధీ అన్నారన్నారు. నేడు పట్టపగలే మహిళా ఒంటరిగా నడిరోడ్డుపై నడిచే పరిస్థితి లేదన్నారు. త్రాగుడు, గంజాయి, డ్రగ్స్ తదితర వ్యసనాలతో మానవ మృగాలుగా మారుతున్నారన్నారు. వైద్యో నారాయణో హరి అన్నారు.. నేడు ఆ వైద్యులకే రక్షణ లేదన్నారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది భయంతో విధులు నిర్వర్తిస్తున్నట్లు వెల్లడించారు. కలకత్తా ఆర్జీ కర్ ఆసుపత్రిలో పీజీ విధ్యార్థినిపై మానభంగం, హత్య మానవజాతి, మగ జాతికీ మాయని మచ్చ అని తులసిరెడ్డి ఆవేదన చెందారు. సమగ్ర, సత్వర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటివి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన భద్రతా, నిఘా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు లక్ష్మిప్రియా, అన్వర్, సుబ్రమణ్యం, ఆయా కళాశాల, పాఠశాలల కరస్పాండెంట్ లు విజయభారతి, ముబీనా, చక్రపాణి రెడ్డి, రమణారెడ్డి, ఓబుల్ రెడ్డి, బిజెపి నేత సుష్మా తదితరులు పాల్గొన్నారు.

# పేదలకిచ్చిన ఇంటి స్థలాలను బండ్ల బాటగా మార్చడం తగదు



కడప సిటి, మేజర్‌న్యూస్: పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను బండ్ల బాటగా మార్చడం తగదని ఇండ్ల పట్టాదారులు మల్లెం విజయ భాస్కర్, శ్రీరాములు, సాంబశివుడు. విజయశేఖర్‌లు అన్నారు. దీనికి సంబంధించి సోమవారం వారు కడప తాసిల్దార్‌కు గ్రీవెన్స్ సెల్ నందు వినత పత్రం అందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కడప నగరం పుట్లంపల్లి గ్రామం సర్వే నంబర్ 2/2 లోని ఒక ఎకరా 73 సెంట్లు రెవెన్యూ రికార్డు ప్రకారం వంక కాలువ ఉందని. ఈ భూమి ఆనుకొని ప్రతాప్ పబ్లిక్ స్కూల్ వారి భూమి ఉందని చెప్పారు అంతే కాకుండా అదే స్థలం ప్రక్కన ఉన్న కాలవ పరంబోగు 28 సెంట్లు ఉందని చెప్పారు. రెవెన్యూ రికార్డు ప్రకారం కొంత స్థలం ప్రభుత్వ పరంబోకుగా ఉందని ఆ స్థలం ఇండ్లు లేని పేదలకు ఇచ్చేందుకు అనుకూలంగా ఉందని చెప్పారు 1998 అప్పటి మండల రెవెన్యూ అధికారి ఖాదర్ బాషా, సత్యనారాయణరెడ్డిలు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారుల అనుమతి కోసం లెటర్ వ్రాసి పంపారని చెప్పారు. అప్పటి ఎమ్మార్వో సత్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు. ఎటువంటి అభ్యంతరం లేదని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా ఇచ్చారని తెలిపారు ఈ సర్టిఫికెట్ ఆధారంగా అప్పటి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్ పల్లా ప్రసాద్‌లు సర్వే చేసి లేఅవుట్ కూడా వేసి 14 మందికి ఇండ్ల పట్టాలు కేటాయించి ఇవ్వడం జరిగిందని చెప్పారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజరికి వినతిపత్రం



గోపవరం మేజర్ న్యూస్ వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి వినతి పత్రం సర్పంచారు. బద్వేల్ డిపో కార్యాలయంలో వికలాంగుల సౌకర్యాలు, వికలాంగుల రాయితీపాసులు, అలాగే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలు మరియు రెగ్యులర్ సంబంధించిన అంశాలను పరిగణములోకి తీసుకోవాలని తెలిపారు. వికలాంగుల సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణంలో వీల్ చైర్ ఏర్పాటు చేయటం వికలాంగుల బస్సు పాస్ సౌకర్యం కొరకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే వికలాంగులకు డిఎం కార్యాలయం వెళ్లడానికి అవస్థలు పడే పరిస్థితి వచ్చింది ఇటువంటి పరిస్థితుల్లో వికలాంగులకు అనువైన ప్రదేశం ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా డిఎం సమయం కేటాయించి బస్సు పాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆర్టీసీ డిపోలో చుట్టూ ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో వికలాంగులకు రిజర్వేషన్ ప్రాతిపదికన షాపులు కేటాయించడం చేయాలని కోరారు. 4% శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు అంగవైకల్యం కలిగిన వారు చేయగలిగే పనులు ఆర్టీసీ శాఖలో నియమించాలని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటులో భాగంగా వికలాంగులందరినీ ఉచిత ప్రయాణానికి అర్హులుగా గుర్తించాలని కోరారు... సమస్యలు విన్నవించుకోవడానికి డిపో మేనేజర్‌ను కలవాలంటే రహదారి లేనటువంటి ఆఫీసును వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా వికలాంగుల సౌకర్యాలు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రాయితీలు వంటి అనేక సమస్యలను పరిష్కరించకపోతే వికలాంగుల ఆందోళనను చేపడతామని తెలియజేశారు ఈ సందర్భంగా సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగినది. డీఎం స్పందిస్తూ తక్షణమే వికలాంగుల సౌకర్యార్థం క్రింద కౌంటర్లు ఏర్పాటు మరియు ట్రై సైకిలు ఏర్పాటు, ఉపాధి అవకాశాలను చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గంగనపల్లి మురళి, ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, పట్టణ అధ్యక్షులు చింతకుంట రఫీ, బి.మఠం మండల కన్వీనర్ బి మునీంద్ర, సభ్యులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రైల్వేకోడూరు చర్చి బంగళా కూల్చివేతను అడ్డుకున్న చర్చి వర్గాలు.

(మొదటి పేజీ తరువాయి)

కిందట చర్చిని నిర్మించారని తెలిపారు. చర్చి పక్కనే సేవకులు నివాసం ఉండేందుకు బంగాళాను నిర్మించడం జరిగిందన్నారు. ఈ బంగాళాలో అమెరికాకు చెందిన లిలియన్ మేయర్, జోయల్ మేయర్ అనేవారు చాలాకాలం ప్రజా సేవ చేశారని తెలిపారు. గతంలో చర్చి ఆస్తులను అమ్మకం పెట్టినప్పుడు అనేక పోరాటాలు చేశామన్నారు. అయినా కొన్ని ఆస్తులను అమ్మేశారని ఆరోపించారు. చర్చి ఆస్తుల వ్యవహారంలో రెండు వర్గాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. ఒకరు అమ్మాలని ఇంకొకరు అమ్మకూడదని ఇలా చాలాకాలంగా వివాదాలు జరుగుతున్నాయన్నారు. చర్చి బంగళాను అర్ధరాత్రి కూల్చడానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు. చర్చి బంగాళాను కూల్చడానికి వచ్చిన వ్యక్తి గతంలో చర్చి ఆస్తులను మింగేసాడని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో మంది మార్బలంతో, మారణాయుధాలతో వచ్చి చర్చి వర్గాలను భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సబబు అని తెలిపారు. బంగాళా, స్థలాన్ని ఎవరు అమ్మారని ప్రశ్నించారు. జరిగిన సంఘటనపై పోలీసులు ఉన్నత స్థాయి విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని, దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని చర్చి వర్గాలు డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా విషయం తెలుసుకున్న రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తక్షణం కూల్చివేతకు వచ్చిన వారిపై కేసులు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆస్తులను కాపాడుతామని ఆయన చర్చి వర్గాలకు హామీ ఇచ్చారు. చర్చి వర్గాలకు భద్రత కల్పిస్తామని తెలిపారు.

# పుల్లారెడ్డి పల్లె యూత్ ఆధ్వర్యంలో యస్.ఐ. చిరంజీవికి ఘనంగా సత్కారం



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం లోని పుల్లారెడ్డిపల్లె దళిత వాడకు చెందిన యువకులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవిని కలిసిన దళిత యువకులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యస్ ఐ చిరంజీవి మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా యువత మా దృష్టికి తీసుకొని రావాలని మీకు ఎలాంటి ఇబ్బందులూ సమస్యలు ఎదురైనా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు పుల్లారెడ్డి పల్లె యూత్ ప్రతినిదులు కరుణాకర్ పవన్, వినయ్, రామయ్య వినోద్ కళ్యాణ్,సన్నీ,సంతోష్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రైలు జనరల్ బోగీలను పెంచాలి

## ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలి



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: రైలు ప్రయాణం సుఖవం తమని భావించి ఎక్కువ శాతం మంది ప్రజలు జనరల్ భోగిలలో ప్రయాణం చేస్తున్నారని, భోగిలను తగ్గించడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ అన్నారు సోమవారం కడప రైల్వే స్టేషన్ దగ్గర ఆయన విలేకరులతో మాట్లాడారు కేంద్ర బిజెపి ప్రభుత్వానికి , కేంద్ర రైల్వే శాఖ కు విన్నవించినా చెవిటి వాని ముందు శంఖం ఊదిన చందంగా ఉందని మండిపడ్డారు ఒక సారి రైల్వే శాఖ మంత్రులు, అధికారులు జనరల్ బోగీల్లో ప్రయాణం చేస్తే ప్రజలు ఇబ్బందులు తెలుస్తాయని చెప్పారు ప్రభుత్వాలు ఆదాయం కోసం కాకుండా, ప్రజల సౌకర్యార్థం కోసం పనిచేయాలని హితవు పలికారు జనరల్ బోగీలు పెంచక పోతే రైల్వే స్టేషన్ ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు పేద, మధ్యతరగతి ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు ఇందులో నగర కమిటీ సభ్యులు విజయకు మార్, మనోహర్ పాల్గొన్నారు

# గత ఏడాది కరువుతో ఇబ్బందులు పడ్డాం

## పంటల బీమా మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి




రాజుపాళెం,మేజర్ న్యూస్: గత ఏడాది వర్షం లేక ఖరీఫ్ రబీలో పంటల సాగు చేసి రైతులు పూర్తిగా నష్టపోయామని గోపాయపల్లె గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకురాలు దుద్దేల పద్మవతి పంటల బీమా పరిహారం మంజూరు చేయించాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. అరకొర వర్షాలకు సాగైనా పంటలకువర్షాలు లేకపోవడంతో రైతులు పూర్తిగా నష్టపోయారని వివరించారు ఖరీఫ్ సీజన్లో పత్తి, మినుము రబీ సీజన్లో శనగ పంట సాగు చేసి నష్టం వాటిల్లిందన్నారు రైతుల పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు మళ్లీ పంట సాగు చేయాలంటే చేతిలో చిలిగివ్వలేక రైతులు కష్టాలు పడుతున్నారన్నారు. 2023-24 ఏడాదిగానుపంట నమోదు చేసుకున్న రైతులందరికీ పంటల బీమా పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పించే విధంగా కృషి చేయాలని ఆమె ఎమ్మెల్యేను కోరారు.అలాగే కొంతమంది రైతులు గత ఏడాది వర్షాలు లేక బీడు భూములుగా ఉంచుకున్నారని వారికి కూడా ప్రభుత్వం ద్వారా సహాయం అందించాలని తెలిపారు

# చిన్నారులు, వృద్ధులకు అల్పాహారం

## - వడ్డించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా మదనపల్లె ఫోటోగ్రఫి అండ్ వీడియోగ్రఫి అసోసియేషన్ దివ్యాంగులకు, వృద్ధులకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్‌బాషా ముఖ్య అతిథిగా విచ్చేయగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మదనపల్లె ఫోటోగ్రఫి అండ్ వీడియో గ్రఫి అసోసియేషన్ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా షాజహాన్ భాషా మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి దివ్యాంగులు మరియు వృద్ధులకు వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎనలేనివనీ, మనం ఎలా ఉన్న అందంగా చూపించే వారు ఫోటోగ్రాఫర్లని,ఈ ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా మదనపల్లె ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ వారు,వారికి వచ్చే కొంచెం వేతనంతో ఇలా అందరూ కలసి సేవాభావంతో ముందుకు రావడం హర్షణీయ మన్నారు. తదుపరి వెలుగు చిన్నారులకు, వృద్ధులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా టిఫన్ వడ్డించారు. ఫోటోగ్రాఫర్ శంకర్ వెలుగు చిన్నారులకు స్వీట్స్ అందజేశారు.కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ శివ ప్రసాద్, ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి, వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి, సోషల్ వర్కర్ యం.గీత,వెలుగు సిబ్బంది, చిన్నారులు వృద్ధులు పాల్గొన్నారు.

# మదనపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించండి



మదనపల్లి మేజర్ న్యూస్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ మాట్లాడుతూ మదనపల్లి సబ్ కలెక్టర్‌కు ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం చేయా లని సబ్ కలెక్టర్ ప్రజా పరిష్కార వేదికలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మదన పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకి 2019 నుండి పోరాటం చేస్తున్న ఈపీఎఫ్ ఈఎస్ఐ సమస్య పరిష్కారం చేయాలని చెప్పండి ఈపీఎఫ్ డబ్బులులో కుటుంబంలో పెళ్లిళ్లు పెట్టుకున్నా నేను ఇల్లు నిర్మాణం చేసుకున్న కొద్దిగా దాచుకున్న అమౌంట్‌ను తీసుకునే పరిస్థితి ఇక్కడ ఉన్నది కానీ మా అకౌంట్లో ఉన్న డబ్బులు మేము విత్డ్రాచేసుకోలేని పరిస్థితు లలో ఉన్నామని చెప్పని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూని యన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న కార్మికులకి గత సంవత్సరం నూని సోపులు ఇంతవరకు ఇచ్చే పరి స్థితి లేదు వెంటనే ఇవ్వాలని చెప్పని కోరడం జరిగింది. గతంలో పారిశుద్విభాగంలో చని పోయిన కార్మికుల కుటుంబాలకి ఉద్యోగం కల్పించాలని ఆనారో గ్యాల పాలైన కుటుంబానికి ఉద్యోగాలు కల్పించాలని కౌన్సిల్ తీర్మానమైన ఈరోజుటికి వాళ్లకు ఉద్యోగంరాని పరిస్థితులలో భవిష్యత్తు కార్యచరణ నిర్వహిస్తారని తెలియ జేయడం జరిగింది. మున్సిపల్ కార్మికులు మాస్టర్ పాయింట్ల దగ్గర టాయిలెట్స్ డ్రింకింగ్ వాటర్ నిర్మాణం చేయాలని పని గతంలో కౌన్సిల్ తీర్మానమైన ఈరోజుటికి ఆ పనులు నిర్వహణ భాగంగా వెంటనే కార్మికులకి డ్రింకింగ్ వాటర్ టాయిలెట్స్ నిర్మాణం చేయాలని చెప్పని కోరడం జరిగింది. మదనపల్లి పరిధిలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం చేయాలని పని గతంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కమిటీ ఎన్నో పోరాటాలు చేసిన సాక్షాత్తు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ల సమక్షంలో ఆమోదమైన ఈ రోజుటికి మదనపల్లిలో స్థలం చూపించే పరిస్థితి నెలకొన లేదు దయచేసి మదనపల్లి, తంబాలపల్లి, పీలేరు, పుంగ నూరు, పలమనేరు, కుప్పం, నుండి మదనపల్లి ఆహ్లాదకరమైన మదనపల్లిలో నెలకొనడం జరిగింది ఉన్నత అధికారులు దయచేసి ఏఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి సహకరించాలని చెప్పని కోరడం జరిగింది లేనిపక్షంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వ హిస్తామని కూడా తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు. పృథ్వీ రాజ్, భాగ్యమ్మ, వెంకటరత్నమ్మ, నాగరాజు, లోకేష్, శ్రీనివాసులు, మధు, శేఖర్, ఉమారాణి, ఓబులేష్, పాల్గొన్నారు.

# మా భూమిని సాగుచేయకుండా దౌర్జన్యం చేస్తున్నారు

## కోర్టు ఇంజక్షన్ ఆర్డరును బేఖాతరు చేస్తున్నారు

## రైతు తలారి శ్రీనివాసులు ఆవేదన



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మాకు పూర్తి హక్కు ఉన్న భూమిని సాగు చేయ నీయకుండా మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రయ త్నిస్తున్నారని రామసముద్రం మండలం, నారిగానిపల్లి పంచాయతీ, పూలకుంట్ల పల్లెకి చెందిన తలారి వెంకటస్వామి కుమారుడు తలారి శ్రీనివాసులు ఆరోపించారు. సోమవారం మదనపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన తాను 4 ఎకరముల భూమి ఆక్రమించానని ఎల్.గంగప్ప, ఎన్.గం గులమ్మ, ఎన్.రామకృష్ణ, తలారి లక్ష్మీదేవి,కుమార్ బాబు తప్పుడు ఆరోపణలు చేశారని, ఇది పూర్తిగా అవాస్తవమని తెలిపారు. సర్వేనెంబర్ 305/5-17లో తలారి రాజమ్మ 1.21సెంట్లు,305/2లో లక్ష్మీదేవి 0.55 సెంట్ల కొనుగోలు చేశారన్నారు. సదరు భూమిలో తమ వ్యవసాయం చేయడానికి వెళ్లగా 14 మంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా మమ్మల్ని అడ్డుకున్నారన్నారు. దీంతో తాము 2008 లో ఆ 14 మందిపై కేసు వేయగా వారు సరైన రికార్డులు చూపించని కారణంగా జూన్ 9,2014 న్యాయస్థానం ఇంజక్షన్ ఆర్డర్ మంజూరు చేసిందన్నారు. అప్పటి నుండి తాము వ్యవసాయ పనులు చేసుకుంటు న్నామన్నారు. ఈ కేసు విషయంలో ప్రతివాదులు కోర్టుకు హాజరు కాకపోగా డిసెంబర్ 01,2015 ఎక్స్ పార్టీ డిగ్రీ అయ్యారన్నారు. ప్రతివాదుల్లో ఒకరైన ఎన్.గంగులమ్మ పేరిట 2016లో అప్పటి రెవెన్యూ అధికారులు తప్పుదు అడంగల్,వన్ -బి,ఆర్ ఓఆర్ రూపొందించి,2018లో కోర్టులో కేసు వేశారని, అయితే కోర్టు దీనిని పరిశీలించి 2008 ఇంజక్షన్ ఆర్డరును విచారణ చేయలేదన్నారు.మునుపటి ఆర్డరును యధావిధిగా కొనసాగే విధంగా ఆదేశించిందన్నారు. న్యాయస్థానం తమకు అనుకూలమైన తీర్పును ఇచ్చిందని, కోర్టు ఆర్డరును పరిగణనలోకి తీసుకొని మా భూమిని సాగు చేసుకోకుండా అడ్డుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ,పోలీస్ అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాజమ్మ, లక్ష్మి దేవమ్మ పాల్గొన్నారు.

# టిడిపి నాయకులపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

## సిపియం ఆరోపణలపై తెదేపా ఆగ్రహం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : దందాలు చేసే సంస్కృతి తెలుగుదేశం పార్టీది కాదని,ప్రజలు సంక్షేమం కోసమే,ఇసుకను ప్రజలకు ఉచితంగా ఇవ్వడం కోసమే ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు.సోమవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్, నాయకులు షంషీర్, సుదీళ్ల సుధాకర్, జేసిబి మధు, జేసిబి వేణు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లిలో ఇసుక అక్ర మ తరలింపులపై ఆదివారం సీపీయం నాయకులు శ్రీనివాసులు చేసిన ఆరోప ణలను తీవ్రంగా ఖండించారు.అధారాలు ఉంటే బయటపెట్టాలని అప్పుడు చర్చకు సిద్ధమని ప్రకటించారు.త్వరలోనే సిపిఎం వెనుక వున్న వారి వివరాలు బయట పెడతామన్నారు. కేవలం ఎమ్మెల్యేకి చెడ్డ పేరు తేవడానికే ఇసుక దందా అని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల ఆర్.జె. వెంకటేష్ తన సొంత పొలం నుండి ఇంటి నిర్మాణానికి ఇసుకు తోలు కొంటుంటే కూడా ఇలాంటి ఆరోపణలే చేశారని గుర్తు చేశారు. షంషీర్ పార్టీ నాయ కుడిగా సేవలు అందిస్తున్నారని,అతనికి ఏలాంటి టిప్పర్లు, ట్రాక్టర్లు, జేసీబిలు లేవని తేల్చి చెప్పారు.ఇసుక మాపియా అని ఆరోపణలతో పేదలకు ఇసుక అందకుండా పోతోందని,మదనపల్లి నియోజకవర్గంలో ఎక్కడ ఇసుక రీచులు లేవని, ట్రాక్టర్స్ ద్వారా ఇసుక తోలే వారిని ఇబ్బంది పెడుతూ పేదల పొట్ట కొట్టవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కమలా మర్రి కృష్ణ,తమ్మిశెట్టి రామకృష్ణ, నాదెళ్ల శివన్న, సహదేవ నాయుడు, పెంచుపాడు స్వామి, జీవినాయుడు, ముద్దుకృష్ణమ నాయుడు, జయరాం యాదవ్ పాల్గొన్నారు.

# పంచాయితీల బలోపేతమే లక్ష్యం

## ఎంపీడీవో గంగయ్య



కలికిరి మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా సర్పంచులు కార్యదర్శులు పనిచేయాలని ఎంపీడీవో గంగయ్య సూచించారు. కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్సులకు మూడు రోజులు పాటు నిర్వహించే రిఫ్రెష్మింగ్ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరం టివోటిలు శేషగిరి కుమార్ రవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అధికారాలు, విధులు, పారిశుద్ధ్యము త్రాగునీటి నిర్వహణ, చెత్త నుండి సంపదను సృష్టించే కేంద్రాల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో యుఓఆర్‌డి పరుశురాం, పంచా యతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

# అభినందన సభ



కలికిరి మేజర్ న్యూస్: విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే పేరు ప్రఖ్యా తులు వస్తాయని తాసిల్దార్ మహేశ్వరి బాయ్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కలికిరి విఆర్‌ఓ విశ్వనాథ, చీకటి పల్లి విఆర్‌ఓ నరేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం తాసిల్దార్ ఆధ్వర్యంలో అభినందనసభ ఏర్పాటు చేశారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ప్రజా సమస్యలను తీర్చినప్పుడే పేరు ప్రఖ్యాతలు వస్తాయని వీరిని ఆదర్శంగా తీసుకొని పని చేయాలని సూచించారు. విఆర్వోలు విశ్వనాథ, నరేష్‌ను పూలమాలవేసి సన్మానించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ఫొటోగ్రఫీ డే



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు ఫిలిం మేకర్స్ క్లబ్ వారు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఫొటోగ్రఫీ గొప్ప కళ అని,అందరూ రాణించలేరని, సృజనాత్మకత చాలా ముఖ్యమని ఆయన అన్నారు.ఒక్క ఫొటోతో ఎన్నో మధుర జ్ఞాపకాలు కదలాడుతాయని,కాలం గిర్రున తిరుగుతున్నప్పటికి ఫొటో చూడగానే వెనక్కి వెళ్లి ఏండ్ల కింది మధురస్మృతులు మనసులో మెదలువుతాయన్నారు.సంతోషం, బాధలు, మధుర ఘట్టాలు,మొదలైనవి సాధించిన విజయాలు, అద్భుత సన్నివేశాలు,కాలానుగుణంగా ప్రకృతిలో చోటుచేసుకునే మార్పులను బంధించి పదిలంగా దాచుకొని మళ్లీమళ్లీ చూసుకునే అవకాశం ఒక్క ఫొటోతోనే సాధ్యమన్నారు.ఇలాంటి రోజున ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మన కళాశాలలోని విద్యార్థులకు వారి నైపుణ్యాన్నీ వెలికి తీయడానికి కళాశాల నందు ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించచడం గొప్ప విషయ మని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పోస్టరును విడుదల చేశారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ రియాజ్ అలీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు శ్రావణ పౌర్ణమి రాఖీ పౌర్ణమి హగ్రీవ జయంతి సందర్భంగా అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, వడమాల పూజ, ఆలయ ప్రధాన అర్చకులు అప్పలా చారి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి భక్తులు గ్రామస్తులు మహిళలు, ఆలయ ధర్మకర్త పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొన్నారు.

# కడపలో కమిషనర్ వై.ఓ.నందన్ మార్నింగ్ విజిట్



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప నగరంలో మార్కింగ్ విజిట్ లో భాగంగా స్టామ్ వాటర్ డ్రైన్స్, కొండాయపల్లి డ్రైన్ సిల్ట్ రిమోవల్ పనులను ఇంజనీరింగ్ మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు.- ఎస్ బిఐ కాలనీ నందు డ్రైన్ ఏర్పాటు పనులను పరిశీలించిన గౌరవ కమిషనర్ గారు డిస్పోజల్ పాయింట్ మెయిన్ రోడ్ నందు కలిపి అక్కడనుండి కెనాల్ నకు 4 ఫీట్ డ్రైన్ ఏర్పాటు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను మరియు కాంట్రాక్టర్ వారికి ఆదేశాలు జారిచేసారు. బిల్టఅప్ జంక్షన్ వద్ద కల్వర్టు నందు సిల్ట్ రిమూవ్ చేయుట కొరకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎస్ బి ఐ కాలనీ డిస్పోజల్ పాయింట్ నుండి బిల్డప్ జంక్షన్ వరకు డ్రైన్ ఏర్పాటుకు సర్వే నిర్వహించి రిపోర్టు సబ్మిట్ చేయవలసిందిగా టౌన్ సర్వేయర్ వారికి సూచనలను ఇచ్చారు. డిస్ట్రిక్ట్ కోర్టు వద్ద స్టామ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించిన గౌరవ కమిషనర్ గారు రోడ్లపై నీరు నిలవకుండా డ్రైన్స్ యందు ప్రతి 10 మీటర్లకు 6/6 ఇంచుల హోల్స్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. డ్రైన్ మరియు రోడ్డు మధ్య గ్యాప్ అట్టితో ఫిల్ చేసి చదును చేయించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.- అప్రోచ్ డ్రైన్స్ ని స్టామ్ వాటర్ డ్రైన్స్ కి కలుపు విధముగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు.

ఆర్ టిసి బస్టాండ్ అవుట్ గేట్ వద్ద నుండి షేప్ డ్రైన్ ఏర్పాటు పనులను ప్రారంభించాలని సూచించారు. డ్రైన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ వారిని ఆదేశించారు.స్ట్రోమ్ వాటర్ వర్క్స్ పనులను పరిశీలించి ట్రాన్స్ఫార్మర్ వద్ద డ్రైన్ పనులను ప్రారంభించాలని సూచించారు. డ్రైన్ నందు నీరు నిలువకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముత్తరాసుపల్లె నందు నూతన రోడ్డు ఏర్పాటు కొరకు ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. కొండయ్య పల్లె వద్ద బిగ్ డ్రైన్ సిల్ట్ రిమూవల్ పనులను పరిశీలించిన గౌరవ కమిషనర్ గారు సిల్ట్ రిమూవల్ పనులను డ్రైన్ చివర నుండి మొదటిలో ప్రారంభించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. కొండాయపల్లి రామాలయం వెనుక వైపు డ్రయిన్ క్లీనింగ్ చేయించాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. ప్రతి ట్రైన్ నందు సెల్ టూ రిమూవ్ చేయనప్పుడు బెడ్ లెవెల్ వరకు సిల్క్ క్లియర్ చేయించే విధంగా కృషి చేయాలని శానిటేషన్ విభాగా అధికారులను మరియు ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. అన్ని సచివాలయ పరిధిలో ఉన్నటువంటి డ్రయిన్స్ నందు పిచ్చి మొక్కలను తొలగించుటకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని శానిటేషన్ విభాగ అధికారులను ఆదేశించారు. ఫుట్ పాత్స్ పై డస్ట్ బిన్స్ మరియు ఎటువంటి ఎంకరేజ్మెంట్స్ లేకుండా తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ బాగా అధికారులను మరియు శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు..ముత్తరాసుపల్లి రోడ్డు నందు అనాదికార డ్రైన్ కనెక్షన్ కి సంబంధించి హౌస్ హోల్డ్ కి నోటీస్ ఇవ్వవలసిందిగా శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ముత్తరాసుపల్లి నందు వేకెన్ట్ ల్యాండ్స్ కి సంబంధించి వివరాలను సబ్మిట్ చేయాలనీ టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ విభాగ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముత్తరాసుపల్లి వద్ద రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని శానిటేషన్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.

# టేకు రథంపై ఊరేగుతున్న వెంకటేశ్వరుడు శ్రీదేవి భూదేవి



జమ్మలమడుగు, మేజర్న్యూస్ : శ్రీ నారాపుర వెంకటేశ్వరుడు శ్రీదేవి భూదేవి సతీసమేతంగా తీవ్రతంపై ఊరేగించారు. జమ్మలమడుగు గ్రామంలో శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో టిటిడి మరియు శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలనుటేకు రథముపై ఆసీనులు గావించి గర్భగుడి చుట్టూ ప్రాకార మహొత్సవము కన్నుల పండుగ జరిగింది. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆనంద ఉత్సవంలో పరవశులయినారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో టిటిడి ఇన్స్పెక్టర్ మోహన్ అర్చకులు శ్రీనాథస్వామి, శ్రీవారి సేవ సమితి ప్రధాన కార్యదర్శి వెంకటకృష్ణుడు, కోశాధికారి గుర్రం శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, సురేష్, శంకరయ్య, రామ చౌడయ్య పాల్గొనడం జరిగినది.

# జగన్ తెచ్చిన పన్నుల పెంపు నల్ల జీవోలను రద్దు చేయాలి : సిపిఐ




జమ్మలమడుగు మేజర్న్యూస్ : కరోనా కష్టకాలంలో జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 మున్సిపల్ చట్ట సవరణల జీవోలు 197,198,199 ద్వారా ప్రతి ఏటా ఆస్తి పన్నులు పెరిగి ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతున్నదని, వెంటనే ఈ జీవో లను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేయాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి మున్సిపల్ ఆర్వో రాంబాబు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి ఆదేశాలను పక్కాగా అమలు చేసే జగన్మోహన్ రెడ్డి కరోనా కష్టకాలంలో ప్రజల తీవ్రంగా ఇబ్బందులు ఎదురకొంటున్న సందర్భంలో జనం గురించి ఆలోచించకుండా అత్యవసర అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి ఎమ్మెల్యేలు, మంత్రులంతా మున్సిపల్ చట్టాన్ని సవరణ చేసి ప్రజా వ్యతిరేక జీవోలు తీసుకొచ్చారన్నారు. జగన్ చెప్పిందే వేదంగా మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశంలో ప్రతి ఏటా ఆస్తి పన్ను పెంపుతో పాటు చెత్త పన్ను తో సహా ఐదు రకాల పన్నులను విధించేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన మున్సిపల్ చట్ట సవరణలు, తెచ్చిన జీవోలు తద్వారా కార్పొరేషన్ లో చేసిన తీర్మానాల నిర్ణయాల వల్ల మూడేళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రజలపై ప్రతి ఏటా పన్నుల భారం మోపుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వం తెచ్చిన 198 జీవో అమలు ద్వారానే అదనపు పన్నుల భారం మోపుతున్నారని, ఇవి పేద మధ్య తరగతి వర్గాలపై మోయలేని భారంగా మారిన నేపథ్యంలో అదనపు పన్నుల పెంపును నిలుపుదల చేయాలన్నారు. నాటి ప్రభుత్వంలో చేసిన నిర్ణయాల తప్పిదాల వల్ల ఇప్పుడు పుర ప్రజలపై భారాలు పడుతున్న నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మున్సిపల్ చట్ట సవరణ లు మార్చి పాత పద్ధతిలోని ఆస్తి పన్నుల విధింపును చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వెంకటరమణ మధు రాంప్రసాద్ సుబ్బన్న కే వెంకటరమణ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వానికి ప్రతీక రాఖీ : కె.శాంత




ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: సౌభ్రాతృత్వానికి ప్రతీక రాఖీ అని ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బి కె శాంత తెలిపారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా వారు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, తహసీల్దార్ గంగయ్య, వైద్యులు మహేష్, రామసుబ్బారెడ్డి, లీలావతి లకు రాఖీలు కట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సనాతన భారతీయ సాంప్రదాయాన్ని గుర్తుచేస్తూ, ధరాన్ని రక్షిస్తూ విలువలను పెంపొందించేందుకు గుర్తుగా, విశ్వమానవ కళ్యాణం కోసం స్త్రీపురుషులు ఇరువురికి వర్తమాన కలియుగంలో భగవంతుని రక్షణ అమసరమని చెప్పే రక్షాబంధనం యజ్ఞోపవితం కావడం వల్ల దీన్ని జంద్యాల పౌర్ణమి శ్రావణ పౌర్ణమిగా జరుపుకుంటారని, కులమతాలకు అతీతంగా దూరంగ ఉన్నవారిని దగ్గరికి, దగ్గరిగ ఉన్నవారిని మరింత దగ్గరికి చేరుస్తు సంబంధాలను బలపరిచే విశ్వసోదర సౌభ్రాతృత్యనికి విలువలకు ప్రతికగా ఈ రక్షాబంధన్ పండుగ జరుపుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ కాలనీలో దొంగలు పడ్డారు

కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలోని దుర్గమ్మ కాలనీలో దొంగలు పడ్డారు. సుమారు పదిమంది దొంగలు ఒకేసారి హల్ చల్ చేశారు. కాలనీలో నివాసం ఉంటున్న స్వర్ణలత ఇంటిలోకి చొరబడి బంగారు ఆభరణాలు నగదు అపహరించినట్లు పోలీస్ వర్గాల సమాచారం. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై హుస్సేన్ లు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు. చోరీ సంఘటనపై ఈ ఆది మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ అధ్యక్షుడిగా బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి ఏకగ్రీవం

## శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ : ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ అధ్యక్షుడిగా బొగ్గుల వెంకట సుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటసుబ్బారెడ్డి నీతి నిజాయితీ గల వ్యక్తి అని, టౌన్ బ్యాంకు అధ్యక్ష పదవికి తగిన న్యాయం చేస్తాడని ప్రజలు అతన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధ్యక్ష పదవికి తగిన న్యాయం చేయాలని సూచించారు. అనంతరం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని అధ్యక్ష పదవికి తగిన న్యాయం చేస్తానన్నారు. టౌన్ బ్యాంక్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, టిడిపి నాయకులు ఇ.వి. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి హెల్పర్స్‌కు టీచర్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలి



కడప కలెక్టరేట్ మేజర్న్యూస్: అంగన్వాడి హెల్పర్స్ కు ప్రమోషన్స్ ఇవ్వాలని,బదిలీలు, పెట్టుకున్న వారిని వెంటనే బదిలీ చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.మనోహర్ కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. రాష్ట్రంలో సీఐటీయు, అంగన్వాడి యూనియన్‌గా అనేక పోరాటాలు నిర్వహించడం ఫలితంగా హెల్పర్స్ కు ప్రమోషన్స్ ఇవ్వాలని,అలాగే 40 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు ఏజ్ రిలాక్షన్ జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాష్ట్రంలో అందరికీ ప్రమోషన్ ఇచ్చారని కానీ కడప జిల్లాలో ఇవ్వలేదన్నారు. బదిలీలకు అర్జీలు పెట్టుకున్న వారిని వెంటనే బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ అర్హులైన వారికి ఇస్తున్నాము. సంవత్సరంలో పెండింగ్ ఉన్నవారికి ఇవ్వాలని ఐసిడిఎస్ పిడికి జారీ చేశారు.కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి ఉన్నారు.

## చమర్తికి రాఖీలు కట్టిన బ్రహ్మ కుమారీలు



రాజంపేట, మేజర్ న్యూస్ సోమవారం రాఖీ పౌర్ణమి పురస్క రించుకొని పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజుని మర్యాద పూర్వకంగా కలిసి బ్రహ్మ కుమారీలు ఆశ్రమం తరపున కుమారి బి.కే సావిత్రి జగన్‌మోహన్ రాజుకి రాఖీలు కట్టడం జరిగింది. ఈ సందర్భంగా తనకు రాఖీ కట్టిన బ్రహ్మ కుమారిలకు, అక్క చెల్లెళ్లకు, ప్రతి మహిళకు టిడిపి తరపున అండగా ఉంటామని, వ్యక్తిగతంగా ప్రతి మహిళను గౌరవించడం తమ బాధ్యతని, రాఖీ పండుగ సందర్భంగా ప్రతిచెల్లికి అక్కకి అండగా నిలిచేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని జగన్మోహన్ రాజు తెలియజేశారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ పట్ట ణంలోని పగడాల పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆల యంలో సోమవారం అత్యంత వైభవం గా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వ హించారు. సీతారామ లక్ష్మణ విగ్రహాల ను ప్రత్యేకంగా అలంకరించారు. వంద లాది మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పగడాలపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## చమర్తిని కలిసిన రూరల్ సిఐ రమణ



రాజంపేట, మేజర్ న్యూస్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.వి రమణ టిడిపి పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు తెలు గుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షు ల చమర్తి జగన్ మోహన్ రాజుని మర్యాద పూర్వకంగా కలసి వారికి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించాలని, అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన వారికి సూచించారు.

## శ్రీ సీతారాముల స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో బత్యాల



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ సోమవారం రైల్వేకోడూరు పట్టణం పగడాలపల్లిలో శ్రీ సీతారాముల స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఆలయ ప్రారం భోత్సవంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు విచ్చేసి శ్రీ సీతా రాముల స్వామి వారిని దర్శించుకుని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు బత్యాలని శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## రోప్ స్కిప్పింగ్ పోటీల్లో మిట్స్ విద్యార్థినికి బంగారు పతకం

అభినందించిన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు బి.టెక్ రెండవ సంవత్సరము – కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ చదువుతున్న బి.మౌనిక రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రోప్ స్కిప్పింగ్ పోటీలలో ప్రతిభ కనపరిచి మొదటి బహుమతి గోల్డ్‌మెడల్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోప్ స్కిప్పింగ్ అసోసి యేషన్ వారు కర్నూలులో నిర్వహించిన ఈ పోటీలలో బి.మౌనిక ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఆయన తెలిపారు.ప్రతిభ కనపరిచిన ఈ విద్యార్థినిని కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్, విక్రమ్ అభినందనలు తెలియజేశారు.

## జెసిబి వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్



పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం అప్పయ్యరాజుపేట గ్రామపంచాయతీకి చెందిన అణపాల చంద్ర నూతనంగా కొనుగోలు చేసిన జె.సి.బి వాహనాన్ని ఎమ్మెల్యే అరవశ్రీధర్ రిబ్బన్ కట్‌చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర మంచిగా లాభాలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అనపాల చంద్రశేఖర్, గణపతిరాజు, వెంకట సుబ్బారెడ్డి, రెడ్డయ్య రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు,ఈశ్వర్ నాయుడు, మహీంద్రా రాయల్, సింగమాల మల్లికార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ఫోలు ప్రేమకుమార్, జంధ్యం సుబ్ర హ్మణ్యం, దొంతు శివయ్య, ఆకేపాటి సుధాకర్ రెడ్డి, తొండాపు ఈశ్వర్ నాయుడు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కార్యాలయ భవనంలోకి డిసిసి బ్యాంక్






చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం డిసిసి బ్యాంకు సేవలు చిట్వేలి ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయి అనడంలో సందేహం లేదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు డిసిసి బ్యాంకు ప్రారంభ మైన అనాతి కాలంలోనే ప్రజల మన్నలను చురగొన్నది ప్రస్తుత బ్యాంకు మేనేజర్ వెంకటరమణ బ్యాంకు సిబ్బంది కలిసి బ్యాంకును అద్భుతమైన రీతిలో చిట్వేలిలో సేవలందిస్తున్నారు ప్రస్తుతం కార్యాలయం చిన్నది కావడంతో అటు సిబ్బందికి వచ్చిన ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుంది అందువల్ల విశాలమైన భవనంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది కార్యాలయ ప్రారంభోత్సవానికి జిల్లా డిసిసి బ్యాంక్ కార్యవర్గం దాదాపు అందరూ హాజరు కావడం విశేషం జిల్లా డిసిసి బ్యాంక్ సీఈఓ పి రాజమణి జిల్లా అడ్వైజర్ సహదేవ రెడ్డి, సత్యనారాయణ డీజీఎం వెంకటేశ్వర్లు ఏజీఎం నారా యణ రాజు ఇంచార్జ్ సుబ్బారెడ్డి బ్రాంచ్ మేనేజర్ వెంకటరమణ అసిస్టెం ట్ బ్యాంక్ మేనేజర్ నారాయణరెడ్డి, ఎస్వి నరసింహ సూపర్వైజర్ విష్ణు సిబ్బంది ఎం అంజలి క్యాషియర్ జాఫర్ సొసైటీ సిబ్బంది లింగం నాగభూషణం రిటైర్డ్ చిట్వేల్ సొసైటీ సీఈఓ యానాదయ్యతోటి సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మిస్సింగ్ కేసులో మహిళ ఆచూకీ లభ్యం



రామాపురం మేజర్ న్యూస్ మండల కేంద్రమైన పాత రామా పురానికి చెందిన కొరివి జయశ్రీ ఇంటి నుండి వెళ్లిపోవడంతో ఆమె భర్త గంగాధర కనిపించలేదని ఈనెల 15వ తేదీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సిం గ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంతో ఆమె ఫోన్‌కాల్ డేటా ప్రకారంగా సుండుపల్లి మండలం సానిపాయిలో ఉన్నట్లు తెలియడంతో రామాపురం ఎస్సై సిబ్బందితో వెళ్లి రామాపురం పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వచ్చినట్లు ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. వెంటనే ఆమె భర్తకు సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్‌కు రమ్మని చెప్పారు. జయశ్రీని భర్త గంగాధరకు అప్పగించినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాస్ శర్మ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకాలమ్మ కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కలికిరి మేజర్ న్యూస్ : కలికిరి మండలం పత్తేగడ పంచాయతీ పాలెం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అంకాలమ్మ కళ్యాణ మండపాన్ని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, సతీమణి తనూజ రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఉదయం నుండి గణపతి పూజ, వాస్తు పూజ, శివపార్వతుల కళ్యాణం, శాంతి ఆయుష్ హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొని పౌరోహితులు అందించిన తీర్థప్రసాదాలు వారు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తేగడ గ్రామంలో పేద ప్రజల కోసం ఈ కళ్యాణ మండపం ప్రారంభించడం జరిగిందని, ప్రజలం దరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, చంద్రారెడ్డి, మల్ రెడ్డి, రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యదర్శి చంద్ర పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా పెంచిన ఆస్థిపన్ను పెంపు ఉపసంహరించుకోవాలి :సిపిఐ




కడప కార్పొరేషన్ మేజర్‌న్యూస్: ప్రజలపై అడ్డగోలుగా ఇష్టానురాజ్యాంగ పెంచిన పన్నుల మోత రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి. చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ జిల్లా వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు పిలుపులో భాగంగా కడప నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ కడప నగర సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించడం. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేసినట్లుగానే కరోనా కష్టకాలంలో జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 మున్సిపల్ చట్ట సవరణల జీవోలు 197,198,199 ద్వారా ప్రతి ఏటా ఆస్తి పన్నులు పెంచేందుకు ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతున్నదని ఈ జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత జగన్ ప్రభుత్వం చెప్పిందే వేదంగా కడప మేయర్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు 2021 జనవరి 11న జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశంలో ప్రతి ఏటా ఆస్తిపన్ను పెంపుతో పాటు చెత్త పన్నుతో సహా ఐదు రకాల పన్నులను విధించేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఏక్కడే గాని అమలుకాని పన్నుల విధానం ఒక్క కడప నగరపాలక సంస్థలోనే 2020 సర్దుబాటు చార్జీల పేరిట సుమారు 18 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై మోపడం సరికాదు అన్నారు. కార్పొరేటర్ల దగ్గర నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు ఆయా స్థాయిల్లో నాటి ప్రభుత్వంలో చేసిన నిర్ణయాల తప్పిదాల వల్ల ఇప్పుడు పుర ప్రజలపై భారాలు పడుతున్న నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మున్సిపల్ చట్టసవరణలు మార్చి పాత పద్ధతిలోని ఆస్తి పన్నుల విధింపును చేపట్టాలన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపి వసూలు చేసే నగరపాలక సంస్థ అధికారులకు మురికివాడలో సామాన్య ప్రజలు నివాస ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. ధర్నా అనంతరం కమిషనర్ వై ఓ నందన్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకటశివ, సహాయ కార్యదర్శిలు కేసి బాదుల్లా, ఉద్దే మద్దిలేటి, కార్యవర్గ సభ్యులు నాగార్జున రెడ్డి, మునయ్య,శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి ,ఈశ్వరయ్య, నాగరాజు, నరసింహులు, అంకుశం, మదార్జ్, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు టౌన్ బ్యాంక్ అభివృద్ధికి డైరెక్టర్ల సహాయంతో కృషి చేస్తా

## చైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బా రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణ ది ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అభివృద్ధికి డైరెక్టర్ల సహాయంతో కృషి చేస్తానని టౌన్ బ్యాంక్ నూతన చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. టౌన్ బ్యాంక్ గత అధ్యక్షుడు వెల్లాల కుమార్ రెడ్డి పలు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో సోమవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి బలపరచిన బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి బరిలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను 17 సంవత్సరాలు టౌన్ బ్యాంక్ డైరెక్టర్ గా పనిచేశానని, ప్రస్తుతం 12 మంది డైరెక్టర్లలో 8 మంది తనకు మద్దతు ఇచ్చారని, వారందరి సహాయంతో బ్యాంక్ ను లాభాల బాటలో నడిపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన ఎన్నికకు కృషి చేసిన ఎమ్మెల్యే వరద, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, నాయకులు ఇ.వి.సుధాకర్ రెడ్డి, వి.ఎస్.ముక్తియార్, బద్వేలి శ్రీనివాసుల రెడ్డి, వద్ది బాలుడు, దానియాల రాఘవ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిశెట్టి బాబు, బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, నాయకులు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ తపాలా ఉద్యోగుల డివిజనల్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.వి. ప్రసాదరావు ఎన్నిక



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు సబ్ డివిజనల్ తొర్రి వేముల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎంవీ ప్రసాద్ రావు ను గ్రామీణ తపాలా ఉద్యోగుల యూనియన్ ప్రొద్దుటూరు డివిజన్ వైస్ ప్రెసిడెంట్గా నేషనల్ యూనియన్ పోస్టల్ ఎంప్లాయిస్ రాష్ట్ర సెక్రెటరీ పి ఎస్ డేవిడ్ రాజ్ 18 ఆగస్టు ద్వైవార్షిక సమావేశాల్లో ఎన్నిక చేశారు. ఎంవి ప్రసాద్ రావు సర్ వేముల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా గత 35 సంవత్సరాల పైన సేవలందిస్తూ గ్రామీణ తపాలా శాఖలో ఎనలేని సేవలు అందిస్తూ వస్తున్నారు . ప్రసాదరావు గ్రామీణ తపాలా ఉద్యోగుల యూనియన్ విభాగంలో పలు సమస్యల కృషికి, యూనియన్ విభాగంలో ఆయన చేసిన సేవా దృక్పథానికి రాష్ట్ర సెక్రెటరీ గుర్తించి వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని యూనియన్ సభ్యులు శివన్న నాయక్ తెలియజేశారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎం.వి. ప్రసాదరావు మాట్లాడుతూ తనను వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర సెక్రటరీ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల స్టాప్ గ్యాప్,పైడ్ లీవ్, స్టేషనరీ సమస్యలపై ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యల సాధనకు తనవంతుగావెంటనే కృషి చేస్తానని, గ్రామీణ తపాల ఉద్యోగుల యొక్క సమస్యలు తెలుసుకోవడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పత్రికా ముఖంగా తెలియజేశారు.

# ప్రేమానురాగాలకు సూచిక రాఖీ పండుగ



వేంపల్లె, మేజర్‌న్యూస్: అన్నా-చెల్లెలు, అక్కా-తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు సూచకం రాఖీ పండుగ అని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం నిర్వాహకులు విజయ, త్రివేణి, సౌమ్యలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన వేంపల్లెలో తహసీల్దార్ వై.హరినాథ్ రెడ్డి, సిఐ ఏ.సురేష్ రెడ్డి లకు వారు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్రమైన పండుగ అందరి బాంధవ్యాలలో కొత్త మాధుర్యాన్ని, ఆనందం శ్రేయస్సును ఇవ్వాలని కోరారు.

# బస్టాండ్ సెంటర్లో కొవ్వొత్తులతో ర్యాలీ




ఖాజీపేట మేజర్ న్యూస్ : కోల్ కత్తలోని జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం సంఘటనకు నిరసనగా సోమవారం రోజున ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి. రాజశేఖర్ రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కడప ఎస్సీ సెల్ చైర్మన్ గున్నంపాటి. వెంకటరమణ స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ కృష్ణ వారి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఖాజీపేట బస్టాండ్ కూడలిలో విద్యార్థులతో కలిసి కొవ్వొత్తులతో నిరసనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేదు అనేదానికి నిదర్శనంగా మరొకసారి కలకత్తా అత్యాచారం చోటు చేసుకుందనీ దీనికి నిరసనగ కలకత్తాలోని ప్రముఖ ప్రభుత్వ సంస్థ అయినా ఆర్.జి.కె మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో దారుణమైన అత్యాచారం జరిగింది. హాస్పిటల్‌లో ఆమె 36 గంటల షిఫ్ట్‌లో ఉండగా తెల్లవారుజామున 2 గంటల వరకు విధులకు హాజరై తర్వాత ఆమె రాత్రి భోజనం చేసి సెమినార్ హాల్లో విశ్రాంతి సమయంలో సంజయ్ రాయ్ అతనితోపాటు ఇంకొంతమంది మానవ మృగాలు అత్యాచారానికి పాల్పడ్డారు, ఈ సంఘటనను ఆ కాలేజ్ యాజమాన్యం ఆత్మహత్యగా తప్పుదారి పట్టించడానికి టీ.ఎం.సి విధేయులు చూస్తుండగా, ఈ ఘటన పెద్ద ఎత్తున ప్రచారం కావడం తో నిరసన కారులు నిరసనలు,ధర్నాలు చేపట్టాడంతో పోస్టుమార్టం నిర్వహించారు. ఆ పోస్టుమార్టం కూడా తప్పు దోవ పట్టించే రకంగా అక్కడి వైద్యులు వ్యవహరిస్తున్నారు. అది సామూహిక అత్యాచారం అయినప్పటికీ, ఒక వ్యక్తి మాత్రమే అత్యాచారానికి పాల్పడినట్టు వక్రీకరిస్తున్నారు. ఇంత జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాలతో లేదు. అత్యాచారానికి పాల్పడిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని, ప్రస్తుత సమాజంలో మహిళలకు రక్షణ లేకపోవడం కనబడతా ఉంది, కావున వారికి ప్రత్యేకమైన చట్టాలు రూపొందించాలని, దేశవ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థులు, డాక్టర్లు, సంఘసంస్కర్తలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు, కావున జూనియర్ డాక్టర్ కి న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటామని అలాగే వారి కుటుంబానికి నష్టపరిహారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలని వారు పేర్కొన్నారు.

# 23వ తేదీన ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేయండి: ఎంపీడీవో



కలసపాడు,మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 23వ తేదీన గ్రామసభలు ఏర్పాటు చేయాలని ,ఎంపీడీవో మహబూబ్బీ తెలిపారు. సోమవారం కలసపాడు మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొని, గ్రామాలలో పేదరిక నిర్మూలన కోసం, గ్రామ అభివృద్ధి పనులకు సంబంధించి దిశా నిర్దేశాలను తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో మహబూబ్ బి, మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కోసం గ్రామసభలలో ఉపాధి పనులను గుర్తించి, రైతులకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. ఆ నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు ఉపయోగపడే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఉపాధి ఏపీవో శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభల కు అన్ని సామాజిక వర్గాల ప్రజలు పాల్గొని, జయప్రదం చేయాలన్నారు. అలాగే స్వయం ఉపాధి పైన రైతులకు అవగాహన కల్పించేలా గ్రామసభలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో సన్న, చిన్నకారు రైతులకు 5 ఎకరాలు భూమి ఉన్నవారికి పంట తోటలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే పశువుల నివాసం కోసం మినీ గోకులాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ గ్రామసభలు పెద్ద ఎత్తులో అన్ని సామాజిక వర్గాల ప్రజలతో మమేకమై కలిసికట్టుగా అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అల్లా బకాష్, పి.ఆర్. ఏ, ఈ, ఈ, హసీనా పర్వజ్, ఏ.పి.ఎం. సుబ్బరాయుడు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు, స్మగ్లర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ కొండారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : గతంలో ఎర్రచందనం కేసులలో ఉన్న వారిని మరియు రౌడీ షీటర్ లను సోమవారం పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ నందు ఎస్సై కొండారెడ్డి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులలో గాని మరే ఇతర నేరాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. హెచ్చరించడమైనది. సమాజం పట్ల సత్ ప్రవర్తన కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు.

# ఎస్సై ని కలిసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల్లో పోరుమామిళ్ళకు వచ్చిన ఎస్సై కొండారెడ్డిని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణమునందు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని, దానికి పరిష్కార మార్గం చూపాలని వారు కోరారు. అలాగే సెప్టెంబర్ నెలలో జరగబోయే వినాయక చవితి పండుగను ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలందరూ సంతోషంగా పండుగను జరుపుకునేలా సహకరించాలని వారు ఎస్సైని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గంగన్న, పబ్లిసిటీ ఆఫీసర్ ఫణిరావు, సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు, సభ్యులు జి శ్రీనివాసులు,చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేట నియోజకవర్గం కన్స్యూమర్ ఫోరం ఏర్పాటు



రాజంపేట,మేజర్ న్యూస్‌బీ రాజంపేటలో సోమవారం రాయల సీమ జోన్ కన్స్యూమర్ పోరం అధ్యక్షులు మేకల దర్బార్ భాష ఆధ్వర్యంలో నియోజకవర్గం కన్స్యూమర్ ఫోరం ఏర్పాటు జరిగింది. అధ్యక్షులుగా దార్ల శ్రీనివాసులు ఆచారి, ఉపాధ్యక్షుడిగా పెయ్యాల శివ, ఉపాధ్యక్షుడిగా ఆలీషేర్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా వారు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వైఖోం నైదియాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి ఫైల్‌ను అందజేసి, శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా మేకల దర్బార్ భాష మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ ఆదేశాల మేరకు ఈ రోజు రాజంపేట, రాయచోటి, మదనపల్లెలల్లో నియోజకవర్గం కన్స్యూమర్ ఫోరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వినియోగదారుల హక్కులను కాపాడాలని, 1986లో చట్టం అమలులోకి వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించా రన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్‌లైన్‌లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్‌వర్డులను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ, కస్టమర్ కేర్ నంబరు సరి చూసు కోవాలని సూచించారు. డిజిటల్ పేమెంట్, క్యూఆర్ కోడ్, మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు జరిపే ముందు విని యోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తప్పకుండా రశీదు పొందాలని సూచించారు. మోసానికి గురైతే కన్జ్యూమర్ ఫోరంలో ఫిర్యాదు చేయాలనీ సూచించారు. రాజం పేటకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తమ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని వెల్లడించారు.

## కార్యదర్శులు కర్తవ్యాలను నెరవేర్చండి

### ఈఓఆర్‌డి దిలీప్ కుమార్



కురబలకోట మేజర్ న్యూస్ : మండలంలోని 13 గ్రామపంచాయతీల సర్పంచులు,కార్యదర్శులు తమతమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తించాలని ఈ.ఓ.ఆర్.డి దిలీప్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం కురబలకోట ఎం.పి.డి.ఓ కార్యాలయంలో కార్యదర్శులు, సర్పంచులకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిపాలన, పారిశుద్యం నీటిసరఫరా వీధిదీపాలు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సర్పంచ్, కార్యదర్శులు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్యక్రమం పంచాయతీలోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాల్సిన భాధ్యత వీరిపై ఉందని ఆయన అన్నారు. పంచాయతీ అభివృద్ధి చెందాలన్నా, అభివృద్ధికుంటుబడాలన్నా వీరిద్దరిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. వీరు సమన్వయంగా మెలిగితే పంచాయతీలో ప్రతిపల్లెను అభివృద్ధి పథంలో పరుగులెత్తించాచని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరినారాయణ, ట్రైనర్లు నిమ్మనపల్లి గ్రామ కార్యదర్శి వెంకటరమణ రెడ్డి, కార్యదర్శులు కంసానివారిపల్లి కార్యదర్శి చంద్రకళ, తెట్టుకార్యదర్శి నవాజ్ సర్పంచ్‌లు కార్యదర్శులు పాల్గొన్నారు.

## నూతన సిఐని కలిసిన మండల నాయకులు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పె క్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి టిడిపి నాయకులు ఆయనను కలిసి శాలువాతో, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ మండల ప్రజలకు తమ వంతుగా అందుబాటులో ఉండి సమస్యలు తీర్చాలంటూ కోరడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు గజ్జల నరసింహారెడ్డి, వెంకటరమణ, కొత్తపల్లి .బొబ్బిలి రాయుడు, మౌలాలి, షేక్ షఫీ, జయసింహారెడ్డి , రమణ ఉన్నారు.

## గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇప్పించండి : సిపిఐ



కెవిపల్లి మేజర్ న్యూస్ కేవీ పల్లి మండలం మఠంపల్లి గ్రామ పంచాయతీ కలికిరి వాండ్ల పల్లెలో పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న గిరిజనులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ మండల తాసిల్దార్‌ని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా సొంత ఇల్లు లేకుండా ప్లాస్టిక్ పట్టు గుడిసెలు నిర్మించు కొని కాపురముంటూ వస్తున్నారని గత ప్రభుత్వంలో ఇల్లు ఇస్తారని ఎంతో ఆనంద పడిన చివరికి మాత్రం వాళ్లు మొండి చేయి చూపించారన్నారు ఈ ప్రభుత్వములోనైనా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పక్క ఇల్లు మంజూరు చేయా లని వారు కోరారు ఈ విషయంపై స్పందించిన తాసిల్దార్ వెంటనే ఈ విష యంపై వివరాలు కనుక్కొని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజురు చేసే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో గిరిజనులు, చెంగన్న, దొర, పాపయ్య, కుమార్ పాల్గొన్నారు.

## మినీ గోకుల షెడ్లను సద్వినియోగం చేసుకోవాలి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: పాడి రైతులంతా ప్రభుత్వం అందించే సబ్సిడీ సద్వినియోగం చేసుకొని పాడి పశువులను సంరక్షించుకోవాలని పాడి రైతులకు సూచించారు పాడి రైతులు గేదెలు ఆవులకు రెండు పశువులకు నాలుగు పశువులకు ఆరు పశువులకు 90 శాతం సబ్సిడీ అందించబడుతుందన్నారు గొర్రెలు మేకలకు 20 50 విస్తీర్ణత గల షెడ్డు నిర్మాణానికి 70 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు 100 కోళ్ళకి 200 కోళ్ళకి 70శాతం సబ్సిడీతో అన్ని కులాల వారికి సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ ఓసి మహిళ యజమాని గృహానికి వర్తిస్తుం దని ఉపాధి హామీ పథకం తరఫున సబ్సిడీ ఇవ్వబడునని ఆసక్తి గలవారు ఆధార్ కార్డు జాబ్ కార్డ్ బ్యాంకు పాస్‌బుక్ స్థలం వివరాలు తీసుకుని తమను సంప్రదించాలన్నారు పాడిపశువులకు మంగళవారం 20వ తేదీ నుండి గాలికుంట వ్యాధికి భూ సెల్లోసిస్ వ్యాధికి టీకాలు వేయడం జరుగుతుందని పశువులు ఆవులు గేదెలు మూడు నెలల పైబడిన అన్నింటికీ టీకాలు వేయించుకొని పశువుల ఆరోగ్యాలను కాపాడుకోవాలని మండల పశు వైద్యాధికారి దుర్గా నాగమ్మ అన్నారు అన్నారు, కార్యక్రమంలో పశుసంవర్ధక సహకారములు మణికంఠ కళ్యాణి హరిత పాల్గొన్నారు

## కబ్జదారుల కోసం భూబాధితులకు అన్యాయం చేయొద్దు

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, పేదల భూములను కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూపుకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణం పట్టణానికి ఆనుకుని ఉన్న రెవెన్యూ పంచాయతీలలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, చెరువు లు, వాగులు, వంకలు,కబ్జా అయ్యాయని గతంలో రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలే దన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ రికార్డులను నిప్పు పెట్టిన నిందితులను ఇప్పటివరకు పట్టుకున్న పరిస్థితి లేదన్నారు. ఈ సంఘ టన జరిగే దాదాపు నెల కావస్తున్న ఏ ఒక్క భూకబ్జాదాన్ని అరెస్టు చేసిన పరిస్థితి లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటనపైన మొదట కనపరిచిన చొరవ ఇప్పుడు కనిపించడం లేదని కబ్జాదారులతో ప్రభుత్వం మిలాకత్ అయిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపైన భూబాధి తులు పెట్టుకున్న నమ్మకాలు గాలికి పోయేలాగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొండను తవ్వి ఎలకను కూడా పట్టలేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాధవ్, తిరుమల, సూరి, కమలాకర్ పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులను పాటిస్తేనే అధిక లాభాలు

### కె వి కె కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల



కలికిరి మేజర్ న్యూస్ : యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే అధిక లాభాలు సాధించవచ్చునని కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ మంజుల తెలిపారు. సోమవారం మేడికుర్తి పంచాయతీలోని ఎద్దులవారిపల్లిలో పిలక దశలో ఉన్న వరి మరియు ఊడల దశలో ఉన్న వేరుశనగ పొలాలను కెవికె, కలికిరి కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. మంజుల మరియు ఇతర శాస్త్రవేత్తలు పరిశీలించారు. వరిలో పొటాష్ జింకు లోపాల లక్షణాలను గమనించారు. వాటి నివారణకు గాను 13.0.45 లీటరు నీటికి 5 గ్రాములు కలిపి పిచికారి చేసి న వారం తర్వాత జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కొన్ని వరి పొలాల్లో అగ్గి తెగుల యొక్క లక్షణాలైనా ఆకులపై ముదురు గోధుమ రంగు అంచుతో మధ్యలో బూడిద రంగుగల నూలు కండె ఆకారపు మచ్చలు గమనించామని తెలిపారు. అగ్గి తెగులు పొలం గట్టు చివర్ల మొదలై లోపలికి వ్యాపించడాన్ని రైతులకు చూపించారు. వ్యాది తీవ్రత బాగానే ఉందని చెప్పారు. రాత్రి పుట కొద్దిగా మంచుతో ఉష్ణో గ్రతలు తక్కువగా పగటి పూట ఎక్కువ ఉష్ణోగ్రతలు ఈ వారంలో రికార్డు అవతున్నవని, ఈ పరిస్తులలో అగ్గితెగులు అనుకూలంగా వ్యాపిస్తోందని దీని నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సిఫారసు చేశారు. కొన్ని వేరుశనగ పొలాల్లో కూర్చబడిన మొక్కలు ఎక్కువ కొమ్మలు కలిగి, చివరన లేత ఆకు పచ్చ చిన్న ఆకులు లక్షణాలు కల మొవ్వ కుళ్ళు వైరస్ తెగుళు ఎండిన మొవ్వ, ఊడలు కాయలపై నల్లటి మచ్చలు లక్షణాలు కల్గిన కాండం కుళ్ళు వైరస్ తెగులు ఎక్కువ తీవ్రతగా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పొలాల ప్రక్కన సాగు చేయకుండా కయ్యలు ఉన్నాయని అందులో విరివిగా కాంగ్రెస్ కలుపు మొక్క (పార్థీనియం) విస్తరించిడం, వేరుశనగ మొక్కల సాంద్రత కూడా చాలా తక్కువగా ఉండటం కారణాల వల్ల రైతులు విత్తన శుద్ధి చేసి విత్తిన తరువాత, పంట 20 రోజుల దశలో రసం పీల్చు పురుగులకు కీటక నాశినిని పిచికారి చేసిన కూడా వైరస్ ఉధృతి అలాగే వున్నదని, ఈ వైరస్ నివారణకు గాను గట్లపై చుట్టూ వయ్యారి భామ మొక్కలను తీసి వాటిని కాల్చివేయాలని, తెగులు సోకిన వేరు శనగ మొక్కలను కూడా తీసి కాల్చివేయాలని సూచించారు. రసం పీల్చే పురు గుల నివారణకు పిచికారి చేసేటప్పుడు గట్ల మీద ఉన్న గడ్డి మీద కూడా పిచికారి చేయాలని సూచించారు. ఇమిడాక్లోప్రిడ్ 0.4 మీ.లీ/ లీ. నీటికి కలిపి పిచికారి చేయా లని తెలిపారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సోముశేఖర్ బాబు, కె. మాధురి, వై.పీరు సాహెబ్ రైతులు పాల్గొన్నారు.

## హార్టికల్చర్ విసీకి సన్మానం



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలంలోని అనంత రాజుపేట ఉద్యాన యూనివర్సిటీ వి సీ డాక్టర్ గోపాల్‌కు ఉద్యాన కళాశాల అధ్యాపక సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్సార్ యూనివర్సిటీ ఉద్యాన విసీగా ఇన్చార్జి బాధ్యత లు చేపట్టాక తొలిసారిగా సందర్శించారు. కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను సిబ్బంది అధ్యాపక బృందం కొనియాడారు. సత్కారసభలో ఆయన మాట్లా డుతూ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అందరి సహకారంతో యూని వర్సిటీని ముందుకు నడిపిస్తానని గోపాల్ అన్నారు. కార్యక్రమంలో అసోసి యేట్ డీన్ శ్రీనివాస్, ఓఎస్‌ఏ సయ్యద్, సదరున్నీసా, విసీ సతీమణి లీలావతి, వెంకట రమణ, శాస్త్రవేత్తలు డాక్టరు రూత్ పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా పని చేద్దాం

## తెదేపాని బలోపేతం చేద్దాం
## కార్యకర్తలకు చమర్తి పిలుపు




రాజంపేట, మేజర్ న్యూస్ కలసికట్టుగా పని చేద్దాం, తెదేపాన్ని బలోపేతం చేద్దాం అని కార్యకర్తలకు టిడిపి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్‌హన్‌రాజు పిలుపునిచ్చారు. సోమవారం రాజంపేట పట్టణం తన క్యాంపు కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజుని గుండ్లూరు మాజీ సర్పంచ్ ముమ్మిడి మదన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి టిడిపి నాయకులు గజ మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలిసి కట్టు గా సమన్వయంతో పనిచేద్దామని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చాల న్నారు. సమస్యలన్నిటిని సామరస్యంగా పరిష్కరించుకుందామని, ఎల్లప్పు డు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని ఈసందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముమ్మిడి మదన్‌మోహన్‌రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ జల్లి సుబ్రహ్మ ణ్యం, నీటిసంఘం మాజీ చైర్మన్ ముమ్మిడి వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నూకచంగల్ రెడ్డి, గంగాబాబుల్‌రెడ్డి సయ్యద్ గఫూర్,మలిశెట్టి శివకుమార్,పొత్తపి హరిబాబు, టిడిపి నాయకులు ఇండ్లూరు వీరయ్య,పగిడి కాలువ బుజ్జి, సయుద్ అహ్మద్ బాషా, గాది రాజు వెంకటసుబ్బరాజు, సంఘ రాజు సురేష్ కుమార్ రాజు, శివప్రసాద్ యాదవ్, చింటు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన

### మూడు రోజులపాటు ముగిసిన ప్రత్యేక హెూమాలు పూజలు
### జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రిపురం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి విగ్ర హ ప్రతిష్టాపన కార్యక్రమాలు మూడు రోజులపాటు ప్రత్యేక హెూమాలు పూ జలు నిర్వహించి సోమవారం జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజలు సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వేదపండితులు నిర్వహించారూ. ఉదయం వేకువ జామున నుండే శ్రీ వేణు గోపాల స్వామి తదితర దేవతా మూర్తుల విగ్రహ మూర్తుల యంత్ర ప్రతిష్ఠ ప్రాణప్రతిష్ఠ విమానగోపుర కలశ ప్రతి స్ర ప్రధాన హెూమం పంచామృత భిషేకం దీప దర్శనం మంగళ హారతి తీర్థ ప్రసదములు అన్నదాన ప్రసదా వినియోగం జరిగింది. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, సిం హాద్రిపురం మండల వైకాపా నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బి దినం చెర్ల, బ్రహ్మానందరెడ్డి, అరవిందనాత రెడ్డి, సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# రాజుల చెరువులో మామిడి చెట్లు నాటిన ఘనుడు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని సూరపు రాజు పల్లె గ్రామం పొట్టిరాజుగారిపల్లె పరిధిలోని రాజుల చెరువులో సర్వే నెంబర్ 18/48,18/49,18/50, లోని మూడు ఎకరాలలో బుడుగుంట పల్లి గ్రామానికి చెందిన ఒక నాయకుడు దౌర్జన్యంగా రాత్రుల సమయంలో మామిడి చెట్లు నాటిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంద ర్భంగా పొట్టి రాజుగారిపల్లి గ్రామస్తులైన పందేటి శివరామరాజు సూరపు రాజు పల్లి సర్పంచ్ దోమ్మ రాజు సుబ్రహ్మణ్యం రాజు, పి. శంకర్రాజు, రవి కుమార్ రాజు, రఘురామరాజుతో పాటు పదిమంది గ్రామస్తులు విలేకరులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజుల చెరువు మొత్తం 84 ఎకరాలు ఉన్నదని అందులో అన్ని వర్గాలవారు చెరువులు ఆక్ర మణ చేసి చెట్లు నాటుకోవడం జరిగిందని ఇది అంతా పట్టా భూమిని వారు అన్నారు. ఇందులో గ్రామ విఆర్ఓ చేతివాటం ప్రదర్శించి అక్రమంగా చెట్లు నాటిన వారికి సహకరించినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా ఈ సమస్యపై రైల్వేకోడూరు డిప్యూటీ తాసిల్దార్‌కు రాతపూర్వకంగా తెలియజేశామని సర్వేరు వీఆర్వోలు పంపి విచారణ చేపడతామని గ్రామస్తులు విలేకరులకు తెలిపారు.

# బిఎస్‌ఫ్యాషన్స్ ప్రారంభించిన సాయి వికాస్ రెడ్డి, ఎమ్మెల్యే అరవ



పుల్లంపేట, మేజర్ న్యూస్ సోమవారం ఉదయం పుల్లంపేట మండలం, అనంతంపల్లి పంచాయతీ, రెడ్డిపల్లి ఆర్ఎస్‌లోని మునగాల బాలాజీ ఆహ్వానం మేరకు బిఎస్ ఫ్యాషన్స్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చే సి, రిబ్బన్ కట్ చేసి రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్డీఏ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవం



వేంపల్లె మేజర్ న్యూస్: వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని వేంపల్లె ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ పార్కులో కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. తమకు ఏదైనా సమస్యలు వస్తే అందరూ కలిసికట్టుగా పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అందరి ఏకాభిప్రాయంతో అసోసియేషన్ బలోపేతం చేసేం దుకు కృషి చెద్దామని సన్నాహించారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు, విడియో గ్రాఫర్లు, డ్రోన్, మిక్సింగ్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంగంపేట లేఅవుట్‌ని పరిశీలించిన కలెక్టర్ శ్రీధర్



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ కనిజాభివృద్ధి సంస్థ మంగం పేట పునరావాసంలో భాగంగా మంగంపేట గ్రామాల లేఅవుట్‌లో ఉన్న చిన్న పాటి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కలెక్టర్ శ్రీధర్ పరిశీలించారు ఈ పర్యవేక్షణలో భాగంగా విద్యుత్ స్తంభాలను సిమెంట్ రోడ్డులను కులాయి పైపులను డ్రైనేజీ వసతులను పర్యవేక్షించి నాణ్యతలను పరిశీలించారు. పర్యట నలో భాగంగా వివాదాస్పదమైన మంగంపేట లేఅవుట్ రాములు గుడి దేవ స్థానం భూమిని సంబంధిత రికార్డులను సర్వేర్ సహాయంతో పర్యవేక్షించి నిర్మాణానికి తలెత్తే సమస్యలపై ప్రజలతో మమేకమై అడిగి తెలుసుకున్నారు అనంతరం లేఅవుట్లో ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు త్వరగా నిర్మా ణాలు చేపట్టి గృహాలు నిర్మించుకోవాలని సూచించారు ప్రభుత్వం నుండి అవ సరమైన మేరకు ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ప్రత్యేక ప్రోత్సాహం అంది స్తామన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ పీర్ ముని ఆర్ఐ రామ్మోహన్ సిపిఓ సుదర్శన్ రెడ్డి మంగంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లకు నీరు విడుదల



ముద్దనూరు మేజర్ న్యూస్ : ముద్దనూరు మండలంలోని శెట్టి వారి పల్లె గ్రామ సమీపంలో ఉన్న హెడ్ రెగ్యులేటర్ నుండి, గాలేరు నగరి సుజల స్రవంతి కాలువ ద్వారా సర్వరాయ సాగర్, వామికుండ రిజర్వాయర్ లకు 500 క్యూసెక్కుల జలాలను విడుదల చేయడం జరిగింది. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి, నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

# పైడిపాలెం రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసిన టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : గండికోట నుంచి చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజ ర్వాయర్, పైడి పాలెం రిజ ర్వాయర్‌కు నీటిని పులివెం దుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) విడుదల చేశారు. భాగంగా చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్‌కు రోజు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. పైడిపాలెం రిజర్వాయర్‌కు రోజూ 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యమే దళితుల అభివృద్ధి నిర్వీర్యం



కడప అర్బన్, మేజర్‌న్యూస్: పాలకుల నిర్లక్ష్యమే దళితుల అభివృద్ధి నిర్వీర్యం అవుతోందని, దళిత ఉద్యమాల్లో యువత భాగస్వాములు కావాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతి రావు పూలే ఆలోచనా విధానం కొనసాగించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ హరీంద్ర నాథ్, చేనేత కార్మిక ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున, రాయలసీమ ఎస్సీ ఎస్టీ హ్యూమన్ రైట్స్ ఫోరం కన్వీనర్ జె.వి. రమణలు అన్నారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు ఆద్వర్యంలో మురారి ప్రవీణ్ కుమార్ అద్యక్షతన సంఘం 7వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని సృష్టించుకోవాలని హితవు పలికారు. దళితుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక నాయకులు బందెల ఓబయ్య, సంగటి మనోహర్‌లు మాట్లాడుతూ అన్ని రంగాల్లో దళితులకు అన్యాయం జరిగిందని ఆర్థిక సమానత్వం కోసం దళితులు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో జనతాదళ్ నాయకులు ప్రతాప్ రెడ్డి, సంఘం రాష్ట్ర నాయకులు మదనపల్లెకు చెందిన మబ్బు వెంకట రమణ, లోకసత్తా నాయకులు శ్రీకృష్ణ దేవరాయలు తదిత రులు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమపై పిఆర్‌ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో చంద్రమోహన్‌కు వినతి పత్రం



గోపవరం మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం ప్రగతిశీల రేవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం సిఆర్ ఎస్ వై ఎఫ్ ఆధ్వర్యంలో బద్వేలు లో ఆర్ డి ఓ చంద్రమోహన్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ గారు స్పందిస్తూ, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కృషిచేసి నిరుద్యోగ,యువతీ యువకులకు ఉపాధి కల్పనకు తోడ్పాటు ఇస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్‌ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం కరువు, వలసలు,రైతుల ఆత్మహత్యలకు నిలయం. ఇలాంటి రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను స్థాపించి,ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని గత కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో సెక్షన్ 8 పొందుపరచి పార్లమెంటు సాక్షిగా ప్రకటించడం జరిగింది. 2014 ఎన్నికల ప్రచారం సందర్భంగా మేము కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సర కాలంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను పూర్తి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని నేటి మన దేశ ప్రధాని నరేంద్ర మోది గారు తిరుపతిలో వెంకన్న సాక్షిగా హామీ ఇవ్వడం జరిగినది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోది సర్కార్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తరుణంలో కడప జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్గా పలు రకాల ఉద్యమాలు, ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ విశాల ఉక్కు ఉద్యమాల వత్తిడితో గతంలో (2018)లో చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేయడం జరిగిందని,ఎన్నికల తరువాత ప్రభుత్వం మారడం జరిగింది. అలాగే గతంలో (2018) ప్రతిపక్షంలో వున్న వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర, ఎన్నికల ప్రచార సందర్భంలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు నెలల లోపు శంకుస్థాపన చేసి సంవత్సరం కాలంలో పూర్తి చేస్తామని కడప జిల్లా ప్రజానీకానికి హామీ ఇచ్చారని, 2019 లో అధికారంలోకి వచ్చిన తరువాత వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు శంకుస్థాపనకే పరిమితమై ఉక్కు పరిశ్రమ పనులను ప్రారంభించకుండా, నిధులను కేటాయించకుండా జగన్ సర్కార్ 5 సంవత్సరాలు పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించి జిల్లా ప్రజానీకాన్ని నిరుద్యోగ యువతీ,యువకులను ఘోరంగా మోసం చేసిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి అయితే ప్రత్యక్షంగా 10000 వేలు మంది నిరుద్యోగులకు పరోక్షంగా 25000 వేలు మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని,అలాగే ఈ పరిశ్రమకు అనుబంధంగా మరీ కొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంటుంది, వీటి చుట్టూ రవాణా వ్యవస్థ (లారీలు, బస్సులు, ట్యాక్సీలు, ఆటోలు మొదలగునవి) హోటల్స్ , లాడ్జీలు, టూరిజం, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు, వివిధ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలు బాగా అభివృద్ధి చెంది, వీటి ద్వారా కూడా కొన్ని వేల మంది నిరుద్యోగులకు ఉపాధి దొరికే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు,కాబట్టి ఇప్పటికైనా నూతనంగా ఏర్పడిన ఎన్.డి.ఎ. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి వెంటనే ఉక్కు పరిశ్రమను నిర్మించి,నిరుద్యోగ యువతీ యువకుల వలసలను నివారించి వారికి ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశం కల్పించి, కడప జిల్లా ప్రజల చిరకాల కళ స్వప్నాన్ని నెరవేర్చాలని, జిల్లా ప్రజల నిరుద్యోగ యువతీ, యువకుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించి, ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్‌ఎస్ వైఎఫ్) గా ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పిఆర్‌ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓ.నాగేంద్రబాబు, పిఆర్‌ఎస్ వైఎఫ్ బద్వేల్ పట్టణనాయకులు మనోజ్,వంశీ,ఆజాద్ పాల్గొన్నారు.

# సరళ రుణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఏపీజీబీ జీఎమ్ పిఆర్ పడగెటవార్



పులివెందుల, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణంలో ప్రగతి గ్రామీణ బ్యాంక్ (మెయిన్ బ్రాంచి)లో ఏర్పాటుచేసిన సరళ రుణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ జనరల్ మేనేజర్ పిఆర్ పడగెట వార్ అన్నారు. స్థానిక ఏపీజీబీలో కొత్తగా ఏర్పాటు చేసిన సరళ రుణ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు సరళ రుణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం నుంచి అవసరమైన రుణాలను అందించేందుకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిద్ధంగా ఉందన్నారు. ఖాతాదారుల శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా ఏపీజీబీ పనిచేస్తుందన్నారు. అన్ని బ్యాంకుల కంటే డిపాజిట్లపై ఏపీజీబీ అధిక వడ్డీ చెల్లిస్తుందన్నారు. తమ బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమం లో రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రసాద్, కడప ఎస్ ఆర్ కె ఇంచార్జ్ షరీఫ్, రీజినల్ ఆఫీస్ ఎస్ఎం ప్రశాంత్, పులివెందుల మెయిన్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాజేష్, పులివెందుల సరళ రుణ కేంద్రం మేనేజర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ లు మేనేజర్ కిరణ్ కుమార్, ఉమామహేశ్వరి, రోహిణి కుమారి, ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి, శశిధర్, నల్లపురెడ్డిపల్లి అలవలపాడు పులివెందుల పూల అంగళ్ళు బ్రాంచ్ వేముల వేంపల్లి, లింగాల మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు పాల్గొన్నారు

# నేడు మానవత శాంతి ర్యాలీ

వేంపల్లె మేజర్‌న్యూస్:నేడు మంగళవారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ చేపట్టనున్నట్లు వేంపల్లె శాఖ చైర్మన్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల నుంచి మొదలుకొని కడప రోడ్డు మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ కొనసాగుతుందని, అనంతరం మానవహారం ఏర్పడుతుందన్నారు. సమాజంలో చక్కటి విలువలు నెలకొల్పి, కులమతాలకు అతీతంగా సర్వమానవాళీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవించాలని కోరుతూ ప్రతి సంవత్సరం శాంతి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ ర్యాలీ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# రసాయన శాస్త్ర పరిశోధనలపై షేక్ మహమ్మద్ అలీకు డాక్టరేట్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ, జెండామాను వీధికి చెందిన షేక్ మహబూబ్ బాష కుమారుడు షేక్ మహమ్మద్ అలీ కు జేఎన్టీయూ అనంతపురం సోమవారం డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ సందర్భంగా జెఎన్‌టీయూ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్. యన్. దేవన్న గారి పర్యవేక్షణలో "%బాజ% ఎల్ సి ఎం ఎస్/ ఎస్ ఉపయోగించి ఫార్మాసూటికల్ డ్రగ్స్ లో జీనో టాక్సిక్ ఇంప్యూరిటీలను గుర్తించడం పరిమాణీకరించడం కోసం విశ్లేషణాత్మక పద్ధతుల అభివృద్ధి ధృవీకరణ" అనే అంశంపైన పరిశోధన సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేట్‌ను జె ఎన్ టి యూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్. వి. నాగ ప్రసాద్ నాయుడు ప్రకటించారు. డ్రగ్స్ లో ఉండే జీనో టాక్సిక్ ఇంప్యూరిటీలను ఏ విధంగా గుర్తించాలి, ఇన్ సిలికో పద్ధతులు ఉపయోగించి వాటి సురక్షిత స్థాయిలను స్థాపించి మరియు %బాజ% ఎల్ సి ఎంఎస్ ఎంఎస్ అనే ఆధునిక పద్ధతులను ఉపయోగించి వాటిని పరిమాణీకరించడం అనే అంశాలను ఈ పరిశోధన గ్రంథం లో ప్రచురించారు. ఈ పరిశోధనకు సంబంధించి ఇప్పటి వరకు ఆరు పరిశోధన పత్రాలను వివిధ రకాల ప్రాముఖ్యత కలిగిన టేలర్ అండ్ ఫ్రాన్సిస్, విల్లీ మరియు స్ప్రింగర్ జర్నల్స్‌లో ప్రచురింపబడ్డాయి. పరిశోధనా సిద్ధాంత గ్రంథాన్ని తన తండ్రి అయిన కీర్తిశేషులు. షేక్ మహబూబ్ బాషకి అంకితం చేయడం జరిగింది. తన కుమారునికి వచ్చిన డాక్టర్ రేటుకు గాను. తల్లి షేక్ జరీనా కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# సంస్కృత భాషతో సంస్కారం

డా.. చింతకుంట శివారెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: సాధారణ అజ్ఞానిని సైతం సంస్కారవంతునిగా తీర్చిదిద్దగల గొప్ప భాష 'సంస్కృతమని' సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింత కుంట శివారెడ్డి అన్నారు. కడప పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంస్కృతశాఖ ఆధ్వర్యంలో సోమవారం 'అంతర్జా తీయ సంస్కృత దినోత్సవం, హయగ్రీవ జయంతి, రాఖీ పూర్ణిమ కార్యక్రమా లను నిర్వహించారు. దీనికి ప్రధానవక్తగా విచ్చేసిన డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ సంస్కృత భాష మధ్య ఆసియా నుండి వచ్చిన ఆర్యుల నుండి భారతదేశానికి సంక్రమించిందన్నారు. రాచరికపు రోజుల్లో సంస్కృతం ఉన్నతంగా ఉండేదని, తరువాత వచ్చిన బుద్ధుడు, అశోకుడు లాంటివారు ప్రాకృతభాషను అభివృద్ధిప రచారన్నారు. రాఖీపౌర్ణమి విశిష్టత, అన్నదమ్ముల అనుబంధం, జంధ్యాలపూర్ణిమతో వర్షాలు కురవడం వంటి విషయాలను తన ప్రసంగంలో పేర్కొన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డా జిరవీంద్ర నాథ్ మాట్లాడుతూ సంస్కృత భాషకు గీర్వాణభాష, దైవ భాష, సురభాష వంటి పేర్లున్నాయన్నారు. సంస్కృత శాఖాధిపతి డా.టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యానికి సంస్కృతం మూలమని, ఈజిప్టు, మెసప టోమియా వంటి దేశాల్లో సంస్కృతి అంకురించకముందే భారతదేశంలో వేదాలు పుట్టాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను సందర్శించిన మహిళ ఎస్సైలు

కడప క్రైమ్, మేజర్ న్యూస్: కడప నగరంలోని కళాశాల విద్యార్థినుల ప్రైవేట్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను సోమవారం సాయంత్రం మహిళా ఎస్.ఐలు శాంతమ్మ, లక్ష్మి, నస్రీన్, హైమావతి, మహిళా పోలీసు సిబ్బంది సందర్శించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఉన్నత విద్య, ఉద్యోగ నిమిత్తం ఉంటున్న మహిళలు, విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో, లేదా ఉద్యోగం చేస్తున్న కార్యాలయంలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, అన్ని వేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రైవేట్ బాయ్స్ హాస్టల్స్ లో పోలీసుల తనిఖీలు చేశారు. ఎస్పీ వి. హర్షవర్ధన్ ఆదేశాల మేరకు కడప నగరంలో ఉన్న 5 ప్రైవేట్ బాయ్స్ హాస్టల్స్ ను తనిఖీ చేసిన వన్ టౌన్ ఎస్.ఐ అమర్ నాథ్ రెడ్డి, చిన్న చౌక్ ఎస్.ఐ రాజరాజేశ్వర రెడ్డి, తాలూకా ఎస్.ఐ తాహిర్ హుసేన్, సిబ్బంది.. మేరకు హాస్టల్స్ కు సంబంధిత అధికారుల గుర్తింపు ఉందా.. ఆరా తీసి రికార్డులు తనిఖీ చేసి హాస్టల్ లో ఉంటున్న యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు..హాస్టళ్ళలో ఉన్న యువకుల వివరాలు పరిశీలించిన పోలీసులు.. సి.సి కెమెరా ల పనితీరును పరిశీలించిన పోలీసు అధికారులు..చెడు వ్యసనాల జోలికెళ్ళవద్దని, అసాంఘిక



కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని సామాజిక బాధ్యత గా పోలీసులకు అందించాలని సూచన చేశారు. హాస్టళ్ళ నిర్వాహకులు నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేరు సోముల వారి వివాహ వేడుకలలో పులివెందుల ప్రముఖులు



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని వాసవి కళ్యాణ మండపంలో పేరు సోముల వారి వివాహ వేడుకలలో పులివెందుల ప్రముఖులు హాజరయ్యారు. పేరుసోముల గంగాధర రెడ్డి జడ్పీహెచ్ఎస్ వేముల కొత్తపల్లి" మరియు పేరుసోముల అనసూయ కొమన్నూతల వారి కుమారుడు అయిన పేరుసోముల మణిదీప్ రెడ్డి మరియు పేరుముల అన్నారెడ్డి పెదట లక్ష్మి రెడ్డి జి హెచ్ ఎస్ ఆర్ ఎస్ ఏ పులివెందులు మరియు అన్నారెడ్డి జయప్రద ఎం పి యు పి స్కూల్ పెద్దరంగాపురం కుమార్తె అయిన అన్నారెడ్డి స్వరూప ల వివాహ మహోత్సవముకు పులివెందులలోని వైకాపా నాయకులు మున్సిపల్ ఇంచార్జ్ వైకాపా ఇంచార్ మనోహర్ రెడ్డి వైకాపా ఇంచార్జ్ వేల్పుల రామలింగా రెడ్డి వేముల జట్టిటిసి కొగటం బయపు రెడ్డి వేముల ఎంపీపీ సాంభశివా రెడ్డి, మరియు పులివెందుల టిడిపి పులివెందుల ఇంజార్జ్ – వెంకట రామి రెడ్డి టిడిపి– తూగుట్ల మధుసుధన్ రెడ్డి మరియు బిజెపి రాష్ట్ర భాజపా నాయకుడు – శశి బుషన్ రెడ్డిలు ఆహ్వానం మేరకు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ప్రముఖులు కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లం పేట మండలం సాధువారిపల్లి హరిజన వాడ గ్రామానికి చెందిన పంతగాని పెంచలయ్య (53) మద్యానికి బానిసై, తన భార్య మందు తాగడానికి డబ్బులు ఇవ్వలేదని మనస్తాపం చెంది 18వ తేది సాయంత్రం తన ఇంటి దగ్గర గల మేకల దొడ్డిలోని పిడుదల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తంలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. పెంచలయ్య కుమా రుడు హరినాథ్ ఇచ్చిన పిర్యాదు మేరకు పుల్లంపేట ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పెండ్లిమర్రిలో ఘనంగా రాఖీ పండుగ జరుపుకున్నా సోదర, సోదరీమణులు...





పెండ్లిమర్రి, మేజర్న్యూస్ : కడప జిల్లా తో పాటు పెండ్లిమర్రి మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేను నీకు రక్ష......నువ్వు నాకు రక్ష....అంటూ అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. హిందు సంప్రదాయ పండుగల్లో అన్నా,చెల్లెళ్లు...అక్కా, తమ్ముళ్ల ప్రేమానురాగాలను చాటిచెప్పేది ఒక్క రాఖీ పండుగే. శ్రావణ మాసంలో వచ్చే పూర్ణిమను "శ్రావణ పూర్ణిమ" అంటారు. దీన్నే 'రాఖీ' లేఖ 'రక్షాబంధన్' పండుగగా పిలుస్తూ ఉంటారు. ఒకప్పుడు ఉత్తర, పశ్చిమ భారతదేశాలలో వైభవంగా జరుపుకునే ఈ పండుగను ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. పండుగ రోజు, అన్నాచెల్లెలు అక్కా తమ్ముడు ఇలా చిన్నా పెద్ద తారతామ్యం లేకుండా తమ ఆప్యాయతలను పంచుకుంటారు. రాఖీని కట్టుకున్న సోదరులు కానుకలతో తమ ప్రేమను చాటుతారు. సోదరసోదరీ భావమున్న ప్రతి ఒక్కరు ఒకరినొకరు కలుసుకొని రాఖీలు కట్టించుకుంటారు."నువ్వు నాకు రక్ష....నేను నీకు రక్ష" అనే నమ్మకాన్ని ఇచ్చిపుచ్చుకుంటారు. ఆయా చోట్ల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు వారి సోదరీమణులు, ఆయా శాఖల సిబ్బంది, మహిళా నాయకులు రాఖీలు కట్టారు. పాఠశాలల్లో విద్యార్థులు ఒకరికొకరు కట్టుకొని, స్వీట్లు తినిపించుకున్నారు.

## ఫ్రీ హోల్డ్‌పై నిబంధన మేర వ్యవహరించాలి

### జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్





పుల్లంపేట, మేజర్ న్యూస్ ఫ్రీ హోల్ భూములపై నిబంధనల మేర వ్యవహరించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సూచించారు. సోమవారం పుల్లంపేట తహసీల్దారు కార్యాలయమును ఆయన ఆకస్మికంగా పనికి చేసారు, ఈ సందర్భంగా ఆయన 2003 కు ముందు ఇచ్చిన పట్టాల గురించి, ప్రజల సమస్యల గురించి చర్చించి కొన్ని సూచనలు జారి చేశారు. ఫ్రీ హోల్డ్ భూములపై నిబంధన వ్యవహరించాలని, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన సూచించారు. అధికారులను అడిగి పలు విషయాల పై చర్చించారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ : సింహాద్రి పురం శ్రీ శ్రీ శ్రీ శ్రీ దేవీ భూ దేవి సమేత లక్ష్మీ వేంక టేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సాయింత్రం శ్రావణ పౌర్ణమి సందర్భంగాసామూహిక సత్య నారాయణస్వామి వ్రత పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎల్లనూరు కు చెందిన వేద పండి తులు సత్య నారాయణస్వామి వ్రతం కథను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాలకు మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరాలయంలో విశేషంగా గోపూజ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ పూర్ణిమ రాఖీ పండగ సందర్భంగా సోమవారం విశేషంగా గోపూజ నిర్వహించారు. ఆలయంలో ప్రాతః కాలం నుండి స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు, గోపూజ గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, చండీ మహా హెూమాలు చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు మరియు వేద పాఠశాల గురువు, శిష్య బృందంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ రామచంద్ర రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫోటో,వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డెగూరే ప్రపంచానికి మొట్టమొదటి ఫోటోగ్రఫీ అందించిన వ్యక్తిగా ఆయనను స్మరించుకోవడం జరిగింది. అందరూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రగతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం మనందరికీ పండుగ రోజు అన్నారు . యూనియన్ సభ్యులంతా కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ నాగరాజు, కమల్, బడేసాహెబ్, అక్రమ్, ప్రియాంక శ్రీనివాసులు, స్టార్ మాబు, నబి, మల్లీ, రఫీ, బాలు, రామకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ మహబూబ్ బాషాను, సత్కరించిన టిడిపి యువ నాయకుడు ప్రహ్లాద రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని ఎగువ తంభళ్ళపల్లె గ్రామపంచాయతీ టిడిపి యువ నాయకుడు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి సోమ వారం కలసపాడు మండల తాసిల్దారు మహబూభాష ను కలసి అభినందించి శాలువా, పూలమాల లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ మహబూబ్ బాషా గారిని గురించి ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ అధికారులు ఇలాంటి సందర్భాలు కలిగించ లేదని నేడు అదికారులు ప్రజలతో మమేకమై సామాన్య ప్రజల్లోకూడా ఎంతో ఉత్సాహాన్ని నింపిందనీ అధికారులు ప్రతినిత్యం ప్రజాజీవనం లో మమేకమై, సామాన్య పేద బడుగు బలహీనవర్గాల లో చైతన్యం.తో పాటు అన్ని వర్గాల ప్రజల కోసం పలు రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు పరచడం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయడం జరుగు తుందన్నారు .కలసపాడు మండల ప్రజలు ప్రభుత్వ అధికారులకు తమ సమస్యలను తెలియ చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మండల అభివృద్ధికి ప్రత్యేక కృషిచేయాలని,వారు కోరారు . ఈ సందర్భంగా మండల తహశీల్దార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, చైతన్య వాంతులై గ్రామ సీమల అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మండల ప్రజలకు సేవా చేయడంలో ఎల్ల వేళలా సిద్ధంగా ఉన్నానని ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు సహకారం అందించి మన మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

# కలకత్తా వైద్యురాలి పై హత్యాచార ఘటన అమానుషం

### ఆర్ సి డి ఎస్ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ : పశ్చిమ బెంగాల్ రాజధాని కలకత్తా ఆర్జి కేర్ ఆసుపత్రి లో మౌమిత అనే వైద్యురాలి పై జరిగిన హత్యాచార ఘటన పట్ల రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి విచారం వ్యక్తం చేసారు. ఇలాంటి ఘటన జరగడం దురదుష్టకరం అని, దోషులు ఎంతటి వారైనా కూడా కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి అమానుష ఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాల్సిన భాధ్యత ప్రతి పౌరుడిపైన ఉందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఒక మహిళ ముఖ్యమంత్రి ఉన్న రాష్ట్రంలో ఒక మహిళపై జరిగిన అగాయిత్యం బాధాకర విషయం ఈ అఘాయిత్యం పై దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తున్న వైద్యులకి తన సంఘీభావం తెలియజేస్తునర. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము ఈ ఘటనపై రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి కాలవ నేషనల్ కన్వీనర్ వల్లపు రెడ్డి వెంగళ్రెడ్డి కోశాధికారి శివ నాగిరెడ్డి సలహాదారులు పురుషోత్తం రెడ్డి రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డి విచారం వ్యక్తం చేసినారు.

# అట్లూరు కెజిబివిలో ప్రిన్సిపాల్ చేతివాటం

### విద్యార్థులకు అందని మెనూ అందిన కాడికి దోచుకుంటున్న ప్రిన్సిపాల్ ఇదేమని ప్రశ్నిస్తే చిరుబిర్రుమంటున్న ప్రిన్సిపాల్

### విలేకరులు ఫోటోలు తీయొద్దంటూ అడ్డుకున్న ప్రిన్సిపాల్




అట్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినిలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందజేయాలనే ఉద్దేశంతో ఉన్నప్పటికీ కడప జిల్లా అట్లూరు మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో దానికి భిన్నంగా నడుస్తోంది 285 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారు . ఒక్కో విద్యార్థికి నెలకు ? 1,400 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది, వీరికి పౌష్టికాహారం కింద ప్రభుత్వం నెలకు ? 3,99,000/ రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రిన్సిపాల్ పౌష్టికాహారం అందించే విషయంలో కక్కుర్తి పడి చేతివాటం ప్రదర్శించడంతో ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్నారు. ఈ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు సంవత్సరానికి పౌష్టికాహారానికి, ఉపాధ్యాయులకు సుమారు కోటి రూపాయలు నిధులు పైచిలుకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదులు ఆరోపణలు మేరకు మేరకు సూర్య విలేఖరి ప్రిన్సిపాల్ అనుమతులతో అట్లూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను విజిట్ చేయగా విస్తు పోయే నిజాలు బయటపడ్డాయి. ఒక్కో విద్యార్థినికి రోజుకు 200 మిల్లీగ్రాములు పాలు ఇవ్వాల్సి ఉండగా అంటే నెలకు 6 లీటర్లు చొప్పున సరాసరి ఇవ్వాలి కానీ 285 మంది విద్యార్థినీలకు రోజుకు పాలు, పెరుగు కలిపి 20 లీటర్లు, ప్రతి ఆదివారం రోజు 14 లీటర్లు పాలు, పెరుగు రెండు కలిపి మాత్రమే అందిస్తున్నట్లు , పాల నిర్వహకుడు ఈశ్వర్ రెడ్డి తెలియజేశారు. అంటే ఒక్కో విద్యార్థినికి రోజుకు35% మాత్రమే పాలు, పెరుగుఅందిస్తున్నట్లు తేలింది. రోజుకు 57 లీటర్లు పాలు, పెరుగు అందించాల్సిఉండగా నెలకు 1,760 లీటర్లు పాలు, పెరుగు, అంది ఇవ్వాల్సి ఉండగా , నెల కు కేవలం 576 లీటర్లు పాలు, పెరుగు కలిపి మాత్రమే వేయించుకుంటూ ఒక్క పాల మీదనే నెలకు ప్రభుత్వం 85,500/ రూపాయలు అందిస్తుండగా నెలకు 37,440రూపాయలు,మాత్రమే పాలవారికి చెల్లించారు. అంటే సరాసరి 49,844రూపాయలు, ఒక్క పాల మీదనే చేతివాటం ప్రదర్శిస్తూ, మిగిలిస్తూ, అలాగే చికెన్ ఆదివారం ప్రతి విద్యార్థినికి రోజుకు 100 గ్రాములు చొప్పున అందించాల్సి ఉండగా 285 మంది విద్యార్థినిలకు వారానికి 28 కేజీలు తేప్పించాల్సి ఉండగా 20 కేజీలు తెప్పించి నాలుగు వారాలకు గాను చికెన్ మీద 6,800 రూపాయలు మిగిలిస్తున్నట్లు చికెన్ నిర్వహకుడు ఎల్లారెడ్డి తెలిపారు. ఒక్కోవిద్యార్థినికి ప్రతిరోజు 5 రూపాయలు విలువ 25 గ్రాములగల పల్లి ఇవ్వాల్సి ఉండగా 2 రూపాయల25 పైసలు విలువగల పల్లీ మాత్రమే ఒక్క విద్యార్థినికి రోజుకు అందిస్తూ ఒక పల్లీల మీదనే నెలకు 42, 750 రూపాయలు బిల్లు పెట్టుకుంటూ 23,513 రూపాయలు మిగిలిస్తున్నట్లు పల్లీలనిర్వాహకుడు మార్వాడి అతను చెప్పారు. అలాగే ప్రతి విద్యార్థికి గ్యాస్ కునెలకు వంద రూపాయలు చొప్పున 28,500 ఖర్చు అవుతున్నట్లు బిల్లులు పెట్టుకుంటారు కానీ ప్రతి నెల 20 గ్యాస్ సిలిండర్లు మాత్రమే ఖర్చవుతూ ఉన్నట్లు ప్రతివారం ఒక్క వారం నాలుగు సిలిండర్లు, ఒక్క వారం ఐదు సిలిండర్లు ,మాత్రమే దించుకునే వారనీ వారానికి రెండు దొంగ బిల్లులు ఇప్పించుకునేవారని గ్యాస్ నిర్వహకుడు కృష్ణారెడ్డి సూర్య విలేఖరికి తెలిపారు. ఈ గ్యాస్ లో సుమారు నెలకు 10300/రూపాయలు మిగులుతున్నట్ల తెలియ వచ్చింది . ఈ విజిట్ లో విద్యార్థినిలకు మెనూ ప్రకారం అందజేయాల్సిన ఆహార పదార్థాల్లో 55% అందజేస్తున్నట్లు స్పష్ట మౌతుంది. ఇలా నాలుగు వస్తువులమీద 88 ,757 రూపాయలు ఒక్క నెల రోజులకు మాత్రమే మిగులు తున్నట్లు తేలింది. ఇలా సంవత్సరానికి నాలుగువస్తుల మీద అంటే సుమారు 9 నెలలు స్కూల్ ఉన్న తొమ్మిది నెలల కు కలిపి 7,98,813 లక్షల రూపాయలు ప్రభుత్వ సొమ్మును మెనూ ప్రకారం అందించకుండా ఈ మొత్తం తన సొంత ఖాతాకు మళ్లించు కుంటూ ప్రతి సంవత్సరం దుర్వినియోగం చేస్తూ పేద విద్యార్థినిల కడుపు మాడుస్తున్నట్లు తేలింది. విద్యార్థినీలకు ప్రభుత్వం మంచి విద్య తో పాటు మంచి నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నప్పటికీ ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ చేతివాటం ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఆశయానికి గండి కొడుతున్నారు. అకౌంటెంట్ లేకపోవటం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై విచారించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు. మండల ప్రజలు కోరుతున్నారు ప్రిన్సిపాల్ వివరణ ధరలు ఎక్కువగా ఉన్నాయి ఏజెన్సీ వారు నష్టపోకూడదనే ఉద్దేశంతో కొన్ని సర్దుబాట్లు చేస్తున్నాము. ఇక్కడికి తనిఖీలకు అధికారులు వచ్చినప్పుడు బాదం పప్పు, పిస్తా. ఇతర డ్రై ఫ్రూట్స్. శీతల పానీయాలు . తదితర ఖర్చులన్నీ భరించాలి, కొంత మొత్తం లంచాల రూపంలో ముట్ట చెప్పాలి కదా అంటూ సెలవిచ్చారు.

# చీనికాయల స్టాళ్లను పరిశీలించిన ఎమ్మెల్సీ

### అధికారులు చీనివ్యాపారస్తులతో కుమ్మక్కై రైతులకు అన్యాయం

### రైతులకు అండగా నిలుస్తాం ఎమ్మెల్సీ భూమిరెడ్డి



పులివెందుల అర్బన్,మేజర్‌న్యూస్ : పులివెందులలో ఉన్నటువంటి మార్కెట్ యాడ్ నందు సోమవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చీనికాయల స్టాళ్లను పరిశీలిస్తూ అధికారులు చీని వ్యాపారస్తులతో కలిసి రైతులకు అన్యాయం చేస్తున్నారని, రైతులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తానని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతో కష్టపడి రైతులు పండించిన చీనీ కాయలను పులివెందుల మార్కెట్ కు తీసుకొస్తే అక్కడ చీటీ వ్యాపారస్తులు రైతులను నిట్ట నిలువునా ముంచేస్తున్నారని, రైతులు ఆయన వద్దకు వచ్చి మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డ్ సిబ్బంది చీని వ్యాపారస్తులతో లోపాయి కారు ఒప్పంద కుదుర్చుకున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు చీనివ్యాపారస్తులతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఢిల్లీ, బెంగళూరు, తదితర రాష్ట్రాలలో చీనీరేటు ఎంత ఉందో కనుక్కొని ఆ రేటును బట్టి ఇక్కడ మార్కెట్ యార్డ్ సిబ్బంది చీనీ కాయల వేలంపాట పెట్టాలన్నారు. అలాకాకుండా అందుకు విరుద్ధంగా ఇక్కడ చీని వ్యాపారస్తులే సవాలు పాడడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వేలంపాట అధికారులు పాడించాలి తప్ప వ్యాపారస్తులు వేలంపాట పడకూడదన్నారు. చిని వ్యాపారస్తులు అందరూ కుమ్మక్కై వారు ఆడింది ఆట పాడిందే పాటలా రైతులను నిట్ట నిలువునా నట్టేటముంచుతున్నారన్నారు. ఇంతవరకు రైతులుఎంత మంచి కాయలు తెచ్చినా కూడా 18000 లు19000 కన్నా ఎక్కువ పలకలేదని ఈరోజు 22,500లు 23000 ఏ విధంగా వేలంపాటలో పలికాయని ఆయన ప్రశ్నించారు. వ్యాపారస్తులు రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ఇంకా కొన్ని రూములు ఏర్పాటు చేయించి మరి కొంతమంది వ్యాపారస్తులను పిలిపించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, రమణారెడ్డి, పటాల బాబు, శివారెడ్డి, గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జ్ఞానేశ్వర నాయుడు, టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.



# పులివెందుల ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి : ట్రాఫిక్ సీఐ హజీవల్లి



పులివెందుల అర్బన్,మేజర్‌న్యూస్ పులివెందుల ట్రాఫిక్ సిఐగా హాజీవల్లి బాధ్యతలు సోమవారం చేపట్టారు. గతంలో ఆయన పులివెందుల ట్రాఫిక్ ఎస్ఐగా పని చేస్తూ పదోన్నతి పై కర్నూల్ మహిళ పోలీస్ స్టేషన్లో సీఐగా నియమితులయ్యారు. ఆయన సోమవారం పులివెందుల ట్రాఫిక్ సిఐ గా బాధ్యతలు చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్కు అంతరాయం కలగ కుండా చూస్తామన్నారు. ప్రజలు ప్రధాన రోడ్లపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తే జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన ప్రజలను కోరారు.

## పన్నుల పెంపు ప్రజలపై భారం జీవోను రద్దు చేయాలి: సీపీఐ



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: గత ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 మున్సిపల్ చట్టాన్ని సవరణ జీవోలు 197,198,199 ద్వారా హాస్పిటల్ పెరిగి ప్రజలపై తీవ్ర భారం పడుతుందని ప్రస్తుత ప్రభుత్వం ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని జమ్మలమడుగు సిపిఐ కార్యదర్శిపత్రిక ముఖంగా తెలియజేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి మున్సిపల్ ఆర్ ఐ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్‌కు నివేదిక అందజేస్తామని ఆరే రాంబాబు తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణ, వెంకటరమణ పాల్గొన్నారు.

# గంజాయి విక్రేత అరెస్ట్



కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప జిల్లా యస్.పి. హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కడప టౌన్ ఎస్ బి డిఎస్ పి సుధాకర్ పర్యవేక్షణలో రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ. వి.సీతారామిరెడ్డి, సిబ్బందితో కలిసి కడప టౌన్, చలమారెడ్డి పల్లి క్రాస్ రోడ్ వద్ద గంజాయి విక్రయిస్తున్న సల్ల నాగేశ్వర్ రెడ్డి అను వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి %=o%.5,000/- ల విలువ కలిగిన 1.1 %ఖ+% ల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారని, రిమ్స్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ వి.సీతారామిరెడ్డి పత్రిక విలేకరుల సమావేశం లో తెలిపినారు. ఈ కేసులో ముద్దాయిలు అయిన సల్ల నాగేశ్వర్ రెడ్డి, నేను వ్యాపారం చేయడం వలన సంపాదించే డబ్బులతో వచ్చు ఆదాయం నా వ్యసనాలకు సరిపడక, ఏదైనా చేసి డబ్బులు సంపాదించాలని అనుకుని, గంజాయి వ్యాపారం అయితే తక్కువ సమయం లోనే డబ్బులు సంపాదించాలని అనుకుని, నాకు పరిచయస్తుడు అయిన, కడప నగరం, చల్మారెడ్డిపల్లె కి చెందిన సాంబశివుడు ను కలిసి ఏదైనా గంజాయి వ్యాపారం చేసుకుంటాను ఎవరైనా తెలిసిన వారు ఉంటె చెప్పమని అడిగినాను. అందుకు సదరు సాంబ శివుడు, నిను గంజాయి ఇస్తాను అధిక ధరకు అమ్ముకుని డబ్బులు సంపాదించుకోమని చెప్పి, నాకు గంజాయి తెచ్చి ఇచ్చినాడు, కడప టౌన్ లో అమ్ముతూ ఉంటారు. ఆ క్రమం లో వారి పైన జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ ల యందు గంజాయి కేసులు కూడా నమోదు అయినాయి. కడప జిల్లా యస్.పి. హర్ష వర్ధన్ రాజు గారి ఆదేశాల మేరకు, కడప టౌన్ డిఎస్ పి సుధాకర్ పర్యవేక్షణలో వారి పైన నిఘా ఉంచడమైనది. ఈ క్రమం లో ఈ దినం ముందస్తు సమాచారం సదరు వ్యక్తి సల్ల నాగేశ్వర్ రెడ్డి గంజ అమ్ముతున్నాడు అని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ. వి.సీతారామిరెడ్డి మరియు సిబ్బందితో కలిసి కడప నగరం చలమారెడ్డి పల్లి క్రాస్ రోడ్ వద్ద గంజాయిని, వ్యక్తిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.5,000/- ల విలువ కలిగిన 1.1 కిలోల ల గంజాయి ని స్వాధీనం చేసుకుని, రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## అజారుద్దీన్ జీకే గ్రూపు తరపున 50,000 ఆర్థిక సహాయం



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్ :అజారుద్దీన్ జీకే గ్రూప్స్ సభ్యుల ద్వారా 30 రోజుల వయస్సు కలిగిన అబ్బాయికి 50,000 ఆర్థిక సహాయం. వివరాల్లోకెళితే నెల్లూరు జిల్లా గనుగాపేట కు చెందిన మాధవరావు %ఛ% లావణ్య దంపతులకు జులై 14 వ తేదీన బాబు జన్మించాడు. జన్మించిన మూడు రోజుల తర్వాత బాబు ఆరోగ్యం సరిగా లేక డాక్టర్ల వద్దకు వెళితే వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండెలో మంచి రక్తం, చెడు రక్తం రెండు కలుస్తున్నాయి అని తెలిపారు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఆపరేషన్ చేయవలసి ఉంటుంది అని డాక్టర్లు తెలిపారు. ఆపరేషన్కు 18 లక్షలు ఖర్చు అవుతుంది అని చెప్పారు. ప్రస్తుతం మాధవరావు గారి కుటుంబం చెన్నైలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో ఉన్నారు . ప్రతిరోజు 50,000 ఖర్చు అవుతూ ఉంది .మాధవరావు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు. మాధవరావు కూడా అజారుద్దీన్ జీకే గ్రూప్లో ఉంటూ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. మన అజారుద్దీన్ జీకే గ్రూప్ లో భాస్కర్ పేరుగల ఒక కానిస్టేబుల్ ద్వారా మాధవరావు అబ్బాయి సంబంధించిన సమస్య గురించి అజారుద్దీన్ జీకే గ్రూప్స్ అధినేత మహమ్మద్ అజారుద్దీన్ కు తెలియజేశారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న మాధవరావు దంపతులు అజారుద్దీన్ జీకే గ్రూప్ సభ్యుల సహకారం కోరారు.అజారుద్దీన్ త్వరగా స్పందించి గ్రూప్ సభ్యుల సహకారంతో 50,000 ఆర్థిక సహాయం చేశారు. వివరాల్లోకెళితే అజారుద్దీన్ జీకే మొత్తం గ్రూప్స్లో 1,40,000 నిరుద్యోగులు ఉంటూ గవర్నమెంట్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. అజారుద్దీన్ ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిరుద్యోగుల కోసం వాట్సాప్ , టెలిగ్రామ్ గ్రూపులు క్రియేట్ చేసి నిరుద్యోగులకు ఉచితంగా మెటీరియల్స్ కరెంట్ అఫైర్స్ పంపిస్తూ ఉన్నారు. అజారుద్దీన్ జీకే గ్రూప్స్ లో ఉంటూ ఉద్యోగాలు సంపాదించిన వాళ్లు 170 వరకు ఉన్నారు. ఈ మంచి పనికి సహకరించిన గ్రూప్ సభ్యులందరికీ అజారుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. అజారుద్దీన్ జీకే గ్రూప్ సభ్యుల సహకారం ఉన్నంతవరకు ఇలాంటి మంచి పనులు కొనసాగుతూనే ఉంటాయి అని తెలిపారు. ఇంకా ఎవరైనా మాధవ్ కుసహాయం చేయాలనుకునే వాళ్ళు స్పందించాలని తెలిపారు.

## పిల్లలు మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా చూసుకోవాలి : సీఐ, ఎస్ఐ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలంలో నూతనంగా ఎన్నికైన ప్రభుత్వ పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్లు మరియు వైస్ చైర్మన్ లతో పోరుమామిళ్ల సిఐ శ్రీనివాసులు మరియు ఎస్సై కొండారెడ్డి లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ మరియు ఎస్ఐ లు మాట్లాడుతూ పాఠశాల యొక్క పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు మత్తుపానీయాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని అలాగే గంజాయి, మద్యం తదితర చెడు అలవాట్లు ఉన్న విద్యార్థుల గురించి వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**ఈనెల 23న కోడూరులో గ్రామ సభకు ఉప ముఖ్యమంత్రి**
**మోడల్ గ్రామపంచాయతీగా మైసూరువారి పల్లె**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులకు సూచించారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు మండలం, మైసూరివారిపల్లెలో గ్రామ సభకు విచ్చేయు సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలిసి గ్రామసభ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఈ నెల 23వ తేదీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రైల్వేకోడూరు మండలం, మైసూరువారి పల్లెలో నిర్వహించే గ్రామ సభకు హాజరుకావడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా అధికారులకు కేటాయించిన విధులు ప్రత్యేక శ్రద్ధతో జాగ్రత్తగా నిర్వహించి గ్రామసభ విజయవంతం చేయాలన్నారు. ఇందులో ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీల ప్రాంతాలలో చేపట్టవలసిన పనులు, ప్రాజెక్టుల ఆమోదం కోసం ఈనెల 23న గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే మంజూరు చేయబడిన పనులు, మరియు పురోగతిలో ఉన్న పనుల గురించి చర్చించడం జరుగుతుందన్నారు.

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

**జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**



కడప, మేజర్‌న్యూస్: అర్జీదారులు విన్నవించే సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి.. వేగవంతంగా నాణ్యమైన పరిష్కారాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) హాలులో.. జేసీ అదితి సింగ్, డిఆర్వో పీడీ ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పీడీ శ్రీలక్ష్మీ లతో కలిసి. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు.. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్దిష్ట గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. పోరుమామిళ్ల మండలం నర్సింగ్ కొట్టాలు గ్రామానికి చెందిన సమత.. తమ గ్రామంలో అంగన్వాడీ పోస్టు ఖాళీగా ఉందని.. సదరు పోస్టుకు తను అర్హురాలిని అని.. మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. మైదుకూరు మండలం గంగాయపల్లెకు చెందిన ఎరుకలయ్య తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. వి.ఎన్. పల్లె మండలం, ఇందుకూరుకు చెందిన రైతు లక్ష్మీరెడ్డి.. జీఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు–2 కాలువ భూసేకరణలో తన వ్యవసాయ భూమి పోయిందని.. నష్టపరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. మైదుకూరు మండల కేంద్రానికి చెందిన చీపాటి బి.వి. అంజనమ్మ.. తనకు కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని.. జిల్లా కలెక్టర్ ను కోరారు. సింహాద్రిపురం మండలం లోమడ గ్రామానికి చెందిన రమణమ్మ, వేణుగోపాల్ లు.. తమ ఊరు మునక ప్రాంతం అని, లోమడ చెరువులో తమ భూములు మునిగిపోయాయని.. నష్టపరిహారం అందించడంలో ఎవరూ పట్టించుకోవడం లేదని కలెక్టర్ కు విన్నవించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ విజయకుమార్, వ్యవసాయ, శాఖ జేడీ నాగేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, సీపీఓ వెంకట రావు, జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, డీటీసీ మీరా ప్రసాద్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.